


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## పరుగుల రాణికి అభినందనలు

జ్యోతి గోల్డ్‌మెడల్ సాధించడంపై సీఎం చంద్రబాబు

7

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్!



- ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో ఆర్థిక ఉగ్రవాదులను ఏరేద్దాం
- వేలకోట్ల ప్రజా సంపద దోచేసి ఎస్టేట్లకు ఎదిగారు
- ఇటుకా... ఇటుకా పేర్చి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం..
- భూ వివాదాలతో ప్రజలు అల్లాడిపోయారు..
- వచ్చే మహానాడు నాటికి భూ సమస్యల పరిష్కారం
- అభివృద్ధి కొనసాగాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండాలి
- వైకుంఠపాళీ అభివృద్ధి వద్దు... నిరంతర అభివృద్ధి సాగాలి
- కడప టీడీపీ అడ్డా అని మహానాడుతో నిరూపించాం
- ఆదరించిన జనం రుణం తీర్చుకుంటాం..
- రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్

2

- అన్నమయ్య ప్రాజెక్ట్ తిరిగి నిర్మిస్తాం
- జూన్ 12లోపు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం
- కడపకు నీళ్లు అందించేందుకు గాలేరు-నగరికి రూ.1,000 కోట్లు
- గండికోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- ఆరు శాసనాలు తెలుగు జాతి అభివృద్ధికి మార్గాలు
- శభాష్ కడప... మహానాడు సూపర్ హిట్
- కార్యకర్తల త్యాగం, పోరాటాల ఫలితమే ఈ ప్రజాపాలన
- మహానాడు బహిరంగ సభలో జాతీయాధ్యక్షులు చంద్రబాబు
- జనసంద్రమైన కడప మహానాడు
- పసుపు పండుగలా ముగింపు సభ

## కడప మహానాడు సూపర్ సక్సెస్

- వివిధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు యువనేత లోకేష్ అభినందనలు 7

## గాలికి పట్టిన గతే జగన్‌కూ..

- చంద్రబాబు అనుభవం, లోకేష్ యువనాయకత్వంలో ప్రగతి బాటలో ఏపీ పరుగులు
- యువనేత ఆరు శాసనాలు భవిష్యత్‌లో పార్టీకి మార్గనిర్దేశకాలు
- కడప జిల్లా అభివృద్ధికి టీడీపీ కృషి
- మహానాడు బహిరంగసభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

9



## కడప గడపలో దిగ్విజయంగా మహానాడు

*- సహకరించిన అందరికీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధన్యవాదాలు* 9

## ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే..

# పసుపు సైన్యమే మనబలం



- విషమద్యంతో 30వేలమంది అమాయకులను బలిగొన్న గత పాలకులు
- విధ్వంస పాలనతో అన్నపూర్ణను అప్పులప్రదేశ్‌గా మార్చేశారు
- మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు
- తెలుగుజాతిని ప్రపంచపటంలో నిలిపిన సీబీఎన్ బ్రాండ్
- తెలుగుప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అన్న ఎన్టీఆర్
- ఏడాదిలోనే రూ.8.5లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- ప్రభుత్వ కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రెడ్‌బుక్ కాదు, రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదు
- కడప మహానాడు వేదికపై యువనేత నారా లోకేష్ సింహగర్జన

వివరాలు 5,6లో...




# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్!

- ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో ఆర్థిక ఉగ్రవాదులను ఏరేద్దాం
- వేలకోట్ల ప్రజా సంపద దోచేసి ఎస్టేట్లకు ఎదిగారు
- ఇటుకా... ఇటుకా పేర్చి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం..
- భూ వివాదాలతో ప్రజలు అల్లాడిపోయారు..
- వచ్చే మహానాడు నాటికి భూ సమస్యల పరిష్కారం
- అభివృద్ధి కొనసాగాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండాలి
- వైకుంఠపాళీ అభివృద్ధి వద్దు... నిరంతర అభివృద్ధి సాగాలి
- కడప టీడీపీ అడ్డా అని మహానాడుతో నిరూపించాం
- ఆదరించిన జనం రుణం తీర్చుకుంటాం..
- రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్
- అన్నమయ్య ప్రాజెక్ట్ తిరిగి నిర్మిస్తాం
- జూన్ 12లోపు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం
- కడపకు నీళ్లు అందించేందుకు గాలేరు - నగరికి రూ.1,000 కోట్లు
- గండికోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- ఆరు శాసనాలు తెలుగు జాతి అభివృద్ధికి మార్గాలు
- శభాష్ కడప... మహానాడు సూపర్ హిట్
- కార్యకర్తల త్యాగం, పోరాటాల ఫలితమే ఈ ప్రజాపాలన
- మహానాడు బహిరంగ సభలో జాతీయాధ్యక్షులు చంద్రబాబు
- జనసంద్రమైన కడప మహానాడు
- పసుపు పండుగలా ముగింపు సభ

కడప (చైతన్య రథం): పాక్ ఉగ్రవాదులను ఏరిపారేసిన ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్... పాజిటివ్, ప్రోగ్రసివ్ పాలిటిక్స్‌కు నాంది పలుకుదామని టీడీపీ జాతీయాధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కడప మహానాడు వేదికగా పిలుపునిచ్చారు. టెర్రరిస్టులు దేశానికి ఎంత ప్రమాదమో.... రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదకరమని.. వారిని రాష్ట్రం నుంచి తరమికొడదామన్నారు. భారతదేశం టెర్రిస్టులపై ఆపరేషన్ సింధూర్ చేసినట్లుగానే... ఆర్థిక ఉగ్రవాదులను 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్'తో రాజకీయల్లో లేకుండా చేద్దామన్నారు. రాజకీయాలు అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వంలో ల్యాండ్, సాండ్, వైన్, మైన్ వంటి స్కాంలతో రాష్ట్రాన్ని దోచేశారని అన్నారు. నాడు నమ్మి ఓటేస్తే జె బ్రాండ్స్‌తో, గంజాయి, డ్రగ్స్‌తో ప్రజల ఆరోగ్యాలు పాడుచేశారని చెప్పారు. అడవులు ఆక్రమించి ఎస్టేట్‌లు నిర్మించుకున్నారని... కొండలు-చెరువులు కూడా మింగేశారని విమర్శించారు. ప్యాలెస్‌ల నుంచి ఎస్టేట్‌ల వరకు అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని... అహంకారంతో విర్రవీగిన వైసీపీకి ప్రజలు బుద్ధిచెప్పారని చంద్రబాబు అన్నారు. పార్టీ ఎలా ఉండాలో, పాలన ఎలా ఉండాలో చెప్పడంలో టీడీపీ ప్రస్థానం ఒక కేస్ స్టడీగా.. పాలకులు ఎలా ఉండకూడదో, పార్టీ ఎలా నడపకూడదో వైసీపీ ఒక కేస్ స్టడీగా పేర్కొన్నారు. గురువారం కడప శివార్లలో మహానాడు 3వ రోజు నిర్వహించిన బహిరంగసభలో పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైసీపీని అడ్రస్ లేకుండా చేస్తామన్న చంద్రబాబు... టీడీపీ కార్యకర్తల త్యాగం, పోరాటాల ఫలితంగానే ఈ ప్రజాపాలన వచ్చిందన్నారు.

## మహానాడు సూపర్ హిట్

'కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు.. దేవుని గడపలో జరిగింది. రెస్పాన్స్ అదిరింది. సూపర్ హిట్ అయ్యింది. ఇక్కడ మీకొక విషయం గుర్తు చేయాలి. గత ఏడాది మే 2న ప్రజాగళం ఎన్నికల సభ కోసం నేను కడపకు వచ్చాను. ఆ రోజు సభలో "కడప రాజకీయం మారుతోంది. కడప గడపలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నాను. ఆ మాట అక్షరాలా నిజమైంది. ఆఎన్నికల్లో కడపలోనే కాదు... రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో అద్భుత విజయం సాధించాం. ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న 10 సీట్లల్లో 7 సీట్లు కూటమి గెలుచుకుంది. ఈ సారి ఇంకొంచెం ఫోకస్ పెట్టి 2029 ఎన్నికల్లో 10కి 10 సీట్లు గెలిచేందుకు సిద్ధమా తమ్ముళ్లూ, ఆడబిడ్డలూ అని చంద్రబాబు ఉత్సాహపర్చారు. మొన్నటి ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 52 స్థానాలకు 45 స్థానాల్లో కూటమిని గెలిపించారు. ఇందులో టీడీపీనే 40 సీట్లు గెలిచింది. వైసీపీకి సీమ జిల్లాల్లో 7 స్థానాలొస్తే, కూటమికి ఒక్క ఉమ్మడి కడప జిల్లాలోనే 7 స్థానాలు వచ్చాయి. ప్రజాతీర్పు మనకు బాధ్యత గుర్తు చేసింది. వైసీపీ ఓటమిని ఇప్పటికీ అర్థం చేసుకోలేదు. అర్థం చేసుకోదు కూడా. టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదు.. ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతం' అని చంద్రబాబు ప్రకటించారు.

## ప్రజా తిరుగుబాటుతో తిరుగులేని విజయం

తెలుగు దేశం పార్టీకి ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, ఎన్నికలు, గెలుపు కొత్త కాదు. గత ప్రభుత్వంపై ఐదేళ్లు మనం పోరాటాలుచేశాం. హింసా రాజకీయాలు, హత్యలు, కేసులు, అవమానాలు, అవహేళనలు, బూతులు అణిచివేతను కార్యకర్తలు ఎదుర్కొన్నారు. మీరే నా బలం, బలగం. ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని.. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు అసాధారణ విజయంతో ఆశీర్వదించారు. 93శాతం స్ట్రయిక్ రేట్, 57శాతం ఓట్ షేర్, అదిరిపోయే మెజారిటీలు ఇచ్చారు. ఒకప్పుడు అసెంబ్లీకి 10 వేలు... 15 వేలు మెజారిటీలు వస్తే మంచి మెజారిటీలు అనుకునేవాళ్లం. కానీ మొన్నటి ఎన్నికల్లో 83 మందికి 30 వేలుపైన,

- (మిగతా వివరాలు 3లో)

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్!

(2వ పేజీ తరువాయి)

30మందికి 50 వేలుపైన, 10మందికి 70 వేలుపైన, ముగ్గురికి 90 వేలుపైన మెజారిటీలు వచ్చాయి. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, భీమిలిలో గంటా శ్రీనివాసరావు, మంగళగిరిలో నారా లోకేష్‌కి 90 వేలకు పైగా మెజారిటీ వచ్చింది. వైనాట్లు, గొడ్డలి పోట్లు అనేది మన రాజకీయం కాదు... ప్రజలిచ్చిన అధికారాన్ని బాధ్యతలా భావించి ప్రతి క్షణం కష్టపడి పనిచేయడం మన విధానం... ఏడాదిగా అదే చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.

### గత ప్రభుత్వంలో ఐదేళ్లూ అంధకారమే

సరిగ్గా ఏడాది క్రితం... రాష్ట్రం చిమ్మచీకట్లో, అస్తవ్యస్త పరిస్థితుల్లో ఉంది. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు పెట్టారు. రూ.1.2 లక్షల కోట్ల బకాయిలు పెట్టారు. అప్పులకు ఏడాదికి కట్టాల్సిన వడ్డీనే రూ.40 వేలకోట్లు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు లేని పరిస్థితి నాడు ఉంది. అయితే కష్టాలను చూసి బెదిరిపోలేదు... సవాళ్లను చూసి పారిపోలేదు... అనుభవంతో ఆలోచించాను. క్లైమోర్ మైన్స్‌కే భయపడని నేను సమస్యలకు భయపడతానా? మనో ధైర్యంతో ముందుకు పోయాం. సంకల్పంతో ఒక్కో ఇటుకా పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే యజ్ఞం చేస్తున్నాం. ఏడాదిలోపే ఎన్నో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలతో సుపరిపాలన అంటే ఏంటో చూపించామని చంద్రబాబు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

### అందరికీ సంక్షేమమే ధ్యేయం

అభివృద్ధి- సంక్షేమం -సంపద సృష్టి నిరంతరం చేస్తూ... మెరుగైన జీవన ప్రమాణాలు అందించే విధానంతో అడుగులు వేస్తున్నాం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. నన్ను నమ్ముకున్న జనం కోసం ఎంతైనా కష్టపడతాను. కోడూరు నుంచి 60 ఏళ్ల వయసులో సైకిల్‌పై ఓ కార్యకర్త కడప మహానాడుకు వచ్చాడంటే అదీ అభిమానం. ఇంతటి అభిమానం పూర్వజన్మ సుకృతం. నెలానెలా ఇస్తున్న పింఛన్లే మనం ఏస్థాయిలో సంక్షేమం అందిస్తున్నామో చెబుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రమైనా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తోందా...? ఏడాదికి రూ.33,000 కోట్లు కేవలం పింఛన్ల కోసం ఖర్చు చేసే రాష్ట్రం ఉందా...? మన ప్రభుత్వం దీనిని సాధ్యం చేసింది. మాటిచ్చిన విధంగా వివిధ వర్గాలకు రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల వరకు పింఛన్లు ఇస్తున్నాం. ముందు 3 నెలల మొత్తాన్ని కూడా కలిపి ఇచ్చాం. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నాం. దీపం పథకం కింద నాడు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. నేడు దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి 4 నెలలకోసారి మీ అకౌంట్లో డబ్బులు వేస్తాం. ఎస్సీ వర్గీకరణకు ఉమ్మడి రాష్ట్రంలో నాంది పలికింది మనమే. ఏబీసీడీ కేటగిరీలు చేసి ఇబ్బందులు, సవాళ్లు అధిగమించి నేడు ఎస్సీ వర్గీకరణ చేసింది మన ప్రభుత్వమే. సోషల్ రీఇంజినీరింగ్‌లో ఇదొక చారిత్రక ఘట్టం. అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై దృష్టిపెట్టాం. వీటి కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదని 203 అన్న క్యాంటీన్లు తెరిచాం. అన్నక్యాంటీన్లను మూసేసి పేదల పొట్ట కొట్టిన వ్యక్తి మనకు అవసరమా.. అని అడుగుతున్నాను. 21 దేవాలయాల్లో నిత్యాన్నదానం ప్రారంభిస్తున్నాం. గత ప్రభుత్వం కేంద్ర ఇచ్చిన నిధులను దారిమళ్లించి... దుర్వినియోగం చేసింది. దీంతో కేంద్రం రాష్ట్రాన్ని బ్లాక్ లిస్టులో పెట్టింది. రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించాం. ఇదీ మన చిత్తశుద్ధి అని చంద్రబాబు ఉద్ఘాటించారు.




### టీడీపీ అంటేనే బీసీల పార్టీ

తెలుగు దేశం అంటేనే బీసీల పార్టీ. టీడీపీకి బీసీలే వెన్నుముక. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ఎప్పుడూ పెద్దపీట వేస్తాం. మొన్నటి బడ్జెట్‌లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించాం. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశాం. పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు ఇస్తాం. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందజేశాం. జీవాల కొనుగోలుకు యాదవులు, కురబలకు ఆర్థిక సాయం చేస్తాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. పిఎం సూర్యఘర్ కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తున్నాం. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకుగాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ ఇస్తాం. అగ్రవర్ణాల వారు తమ ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు పెట్టుకుంటే రూ.78 వేలు సబ్సిడీ ఇస్తాం. రైతులు పొలాల్లో పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలి. వేద విద్యార్థులకు రూ.3 వేల భృతి, అర్చకుల జీతాలు రూ.15 వేలు, ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు, పాస్టర్లకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాలు పెంచాం. ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమరావతిలో 5 ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం, స్మారకం నిర్మిస్తాం. జూనియర్ న్యాయవాదులకు భృతి చెల్లిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా పాలనను సులభం చేస్తాం. సాంకేతికతతో అవినీతికి తావులేకుండా చేస్తాం. దేశంలోనే ప్రథమంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 'మన మిత్ర'తో 380 సేవలు అందిస్తున్నాం. త్వరలో ఈ సేవల్ని 500కు పెంచుతాం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజాభిప్రాయంతో సేవలు మెరుగుపరుస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



### 6 శాసనాలతో అద్భుత ఫలితాలు

ఈ మహానాడులో తీర్మానించుకున్న 6 శాసనాలతో నూతనత్వాన్ని, కొత్త నాయకత్వాన్ని తెచ్చాం. ఈ శాసనాలను తూచా తప్పకుండా అమలుచేసి తిరుగులేని ఫలితాలు సాధిద్దాం. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతీ ఏడాది ఏంచేశామో చెపుతాం. 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యం. ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించి, కనీస అవసరాలు తీర్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం కడప శివార్లలో మహానాడు 3వ రోజు నిర్వహించిన బహిరంగ సభలో పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. కార్యకర్తే అధినేత అని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ. 2 లక్షల 67 వేలు. వచ్చే 22 ఏళ్లలో దానిని రూ.55 లక్షల చేసే బాధ్యత నేను తీసుకుంటాను. వెల్త్, హెల్త్, హ్యాపీ మన నినాదం. నా జీవితంలో ఇలాంటి మహానాడును చూడలేదు. వచ్చే నెల జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకారం చుడతున్నాం. విశాఖ ఆర్కే బీచ్ పక్కన ఐదు లక్షలమంది యోగా చేస్తారు. ఇదో ప్రపంచ రికార్డు. రాష్ట్రమంతటా 2 కోట్లమంది యోగా చేస్తారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, 'పేదరికం లేని సమాజం తీసుకొస్తానని హామీ ఇస్తున్నాను' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కార్యక్రమం చివరిలో కోడూరునుంచి సైకిల్‌పై వచ్చి మహానాడుకు హాజరైన కార్యకర్తను సీఎం సన్మానించారు. ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విజ్ఞప్తి మేరకు కడపకు తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు, బుగ్గవంక చెరువు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి సభా వేదికగా హామీ ఇచ్చారు.

### 4 ఏళ్లలో మెగా ప్రాజెక్టులు, మెగా లక్ష్యాలు

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే ఢిల్లీలో మనకు పరపతి పెరిగింది. కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. 2027 డిసెంబర్‌లోగా పోలవరం పూర్తిచేసే బాధ్యత నాది. విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ కాపాడాం... రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం. మూడు ముక్కలాటతో రాజధాని లేకుండా చేశారు. మన ప్రభుత్వం వచ్చేసింది. అమరావతికి రూ.15 వేల కోట్లు సమకూర్చేందుకు కేంద్రం సహకరించింది. ఇంటింటికీ నీళ్లు అందించాలనేది ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన. అయితే గత పాలకులు కేంద్రం తెచ్చిన జల్ జీవన్ మిషన్, అమృత్‌వంటి పథకాలను కూడా నిర్వీర్యం చేశారు.

### ప్రభుత్వోద్యోగులకు లబ్ధి

టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవ్‌ల సొమ్ము ఇచ్చాం. గత ప్రభుత్వం ఉద్యోగులను అవమానాలకు గురిచేసింది. వారి పిఎఫ్ సొమ్మును కూడా మింగేసింది. నేడు మన కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు ఇవ్వడమేకాకుండా... ఏడాది కాలంలో రూ.7,500 కోట్లు వివిధ మొత్తాల కింద విడుదల చేశాం. అంగన్‌వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లబ్ధి చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశామని చంద్రబాబు పేర్కొన్నారు.

### భూ బకాసురుల ఆటలు సాగవు

గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలకు, భూ మాఫియాలకు ప్రజలు అల్లాడిపోయారు. నా రాజకీయ జీవితంలో ఈ స్థాయి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదు. పేదలను దోచుకునేందుకు 22 %ను అస్త్రంగా చేసుకున్నారు. ఆస్తులను వివాదాల్లోకి నెట్టారు. అధికారంలోకి రాగానే ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. కొత్తగా యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. మనం అధికారంలోకి రాకపోయుంటే మీ భూములన్నీ లాక్కునేవారు. రాబోయే మహానాడు కల్లా భూ సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### యువత కలలు నెరవేరుస్తున్నాం

మొన్నటి విజయంలో యువత భాగస్వామ్యం మరువలేం. వారి భవిష్యత్ కోసమే నేను పనిచేసేది. యువశక్తికి అవకాశాలు కల్పిస్తే... అద్భుతాలు చేస్తారని నేను బలంగా నమ్ముతాను. అందుకే ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుంచే 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పాం. దాని కోసమే కష్టపడుతున్నాం. రూ.7 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులు, 6 లక్షలమందికి ఉద్యోగావకాశాలు ఇప్పటికే వచ్చాయి. మీ రాష్ట్రంలో భూతం ఉంది. రావాలంటే భయమేస్తోందని కొందరు పారిశ్రామికవేత్తలు అన్నారు. ఆ భూతాన్ని భూస్థాపితం చేస్తున్నామని భరోసా ఇచ్చాను. నూతనంగా తీసుకువచ్చిన 20కు పైగా పాలసీలతో ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటికి రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాం. ఏడాదిలో దేశీయ పెట్టుబడుల్లో అగ్రస్థానంలో ఉన్నాం. వృద్ధి రేటులో దేశంలో రెండో స్థానానికి వచ్చాం. అమరావతికి క్వాంటమ్ వ్యాలీ,

- (మిగతా వివరాలు 4లో)

చైతన్యరథం

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్!



(3వ పేజీ తరువాయి)

విశాఖకు గూగుల్, టీసీఎస్... అలాగే రాష్ట్రంలో రిలయన్స్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, ఎన్టీపీసీ, ఎల్జీ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. నాలెడ్జ్ ఎకానమీలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్ది యువతకు ఉపాధి కల్పించడంతో పాటు వర్క్ ఫ్రమ్ అవకాశాలు కల్పిస్తామన్నారు.

## అభివృద్ధి వికేంద్రీకరణ.... రాయలసీమ డిక్లరేషన్

రాయలసీమ అంటే రాళ్ల సీమ కాదు.... రాయలసీమను రాష్ట్రానికి ఒక మణిహారంగా మారుస్తాం. రాయల సీమ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి ఫ్యాక్షనేనని నాడే గుర్తించాం. సీమ గడ్డపై ఫ్యాక్షన్ ఉండకూడదని కఠినంగా వ్యవహరించాను. రాయల సీమ అభివృద్ధికి మన దగ్గర ప్రత్యేక బ్లూప్రింట్ ఉంది. ఎడ్యుకేషన్ సంస్థలు, ఇరిగేషన్, హార్టికల్చర్, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, టూరిజం, హైవేలు, పారిశ్రామిక కారిడార్లు, ఇండస్ట్రియల్ నోడ్ లతో సీమలో ఏ జిల్లాకు ఏం చెయ్యాలో పక్కా ప్రణాళిక ఉంది. ఇప్పటికే తిరుపతిలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్, ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ, ఐఐటీ-డీఎం, అనంతపురంలో సెంట్రల్ యూని వర్సిటీ,నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ వంటి సంస్థలు మనం తెచ్చాం. కడపలో హజ్ హౌస్ మొదలుపెట్టి 90 శాతం నిర్మిస్తే... గత ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదు. 6 నెలల్లో హజ్ హౌస్ పూర్తి చేస్తాం. లేపాక్షి - ఓర్వకల్ కారిడార్‌లో డిఫెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్ సిటీ, ఆటోమొబైల్ పరిశ్రమలు, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు తీసుకొస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం. ఆరోజు ఓబులాపురం మైన్స్ పేరుతో దొంగ వ్యాపారం చేసి ఇనుప ఖనిజాన్ని విదేశాలకు తరలించారు. ఆ స్కామ్‌లో భాగస్వాములు జైల్లో ఉన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు నేను శంకుస్థాపన చేస్తే మళ్లీ భూమి పూజ చేసి నాటకాలాడారు. జూన్ 12లోగా కడపలో స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం. ఫేజ్ 1లో రూ.4,500 కోట్లతో, ఫేజ్ 2లో మరో రూ.4,500 కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తాం.ఇది పూర్తి చేసి 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల అభివృద్ధి పనులు రూ. 5 వేల కోట్లతో జరుగుతున్నాయి.

## సీమలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

నీటి విలువ, రైతు కష్టం విలువ తెలిసిన పార్టీ తెలుగు దేశం. రాయలసీమకు సాగునీళ్లు ఇవ్వాలని మొదట ఆలోచన చేసిందే ఎన్టీఆర్. సీమకు నీళ్లిస్తాం. తెలుగుగంగ, కెసి కెనాల్ అభివృద్ధి, హంద్రీనీవా, గాలేరు - నగరి, మచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టినవే. వేదవతి, అలగనూరు, గండికోట లిఫ్ట్ ప్రాజెక్టులు మన చొరవే. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్‌ను పునర్ నిర్మిస్తాం. నాటి మన ప్రభుత్వంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ఖర్చు చేసింది కేవలం రూ. 2 వేల కోట్లు మాత్రమే. సీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలని పోలవరం-బనకచర్ల కు రూపకల్పన చేశాం. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల అనుసంధానం జరుగుతుంది. నేను సంకల్పం చేస్తే వదలను. హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 1, ఫేజ్ 2 కోసం రూ.3,873 కోట్లతో పనులు చేస్తున్నాం. గాలేరు నగరి పనులు పూర్తి చేసి జలాలు కడపకు తీసుకురావడానికి అవసరమైన రూ. 1,000 కోట్లు ఇప్పుడే విడుదల చేస్తున్నాను. రాయలసీమను ఉద్యానవన పంటలకు చిరునామాగా చేస్తాం. గండికోట ఎపి గ్రాండ్ క్యానియన్. దీన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. అక్కడే శ్రీకృష్ణ దేవరాయుల 100 అడుగుల విగ్రహం పెట్టి... ప్రజల అభిమతం నెరవేరుస్తాం. తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, శ్రీశైలం, అహోబిలం, మంత్రాలయం, పుట్టపర్తి క్షేత్రాలను టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తాం. సీమలో రాబోయే రోజుల్లో పేదరికం ఉండదు. రాష్ట్రానికి మణిహారంగా తయారుచేస్తాం. ప్రజల జీవితాలు మార్చేది మంచి పాలన, మంచి పాలసీలు మాత్రమే. కులం, మతం, ప్రాంతం కాదు. అందుకే ప్రజలు ఏ పార్టీ మంచిచేస్తుంది.. ఏ పాలకుడు అభివృద్ధి చేస్తాడు అనేది చూడాలి. 2019లో తెలుగు దేశం రాకపోవడం వల్ల ఎంత నష్టపోయారో ప్రజలు మరిచిపోకూడదు. 2004 వరకూ తెలంగాణలో టీడీపీ చేసిన అభివృద్ధి ఆ రాష్ట్రాన్ని ఎకానమీలోనే దేశంలోనే నెంబర్ వన్ చేసింది. నాడు గెలిచి ఉంటే... ఇప్పుడు మనం చెప్పుకున్న పనుల్లో అనేకం గతంలోనే పూర్తయ్యేవి. తెలుగుదేశం అధికారానికి దూరమైన ప్రతి సారీ.... రాష్ట్రం అంధకారంలోకి వెళిపోతుంది. అందుకే చెపుతున్నా... మంచి పాలకులు కొనసాగాలి. అభివృద్ధి అనేది వైకుంఠపాళి కాకూడదు. అప్పుడే అనుకున్న ఫలాలు ప్రజలకు అందుతాయని పార్టీ జాతీయాధ్యక్షుడు, ప్రభుత్వాధినేత సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.











## ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే..

# పసుపు సైన్యమే మనబలం

- విషమద్యంతో 30వేలమంది అమాయకులను బలిగొన్న గత పాలకులు
- విధ్వంస పాలనతో అన్నపూర్ణను అప్పులప్రదేశ్‌గా మార్చేశారు
- మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు
- తెలుగుజాతిని ప్రపంచపటంలో నిలిపిన సీబీఎన్ బ్రాండ్
- తెలుగుప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అన్న ఎన్టీఆర్
- ఏడాదిలోనే రూ.8.5లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- ప్రభుత్వ కొనసాగింపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రెడ్‌బుక్ కాదు, రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదు
- కడప మహానాడు వేదికపై యువనేత నారా లోకేష్ సింహగర్జన



కడప (చైతన్యరథం): వైసీపీ విధ్వంస పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. దేశానికే అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా మార్చేశారు.. ఒక్క కొత్త కంపెనీ రాకపోగా ఉన్న కంపెనీలు ఇతర రాష్ట్రాలకు పారిపోయాయి..అంతులేని ధనదాహంతో విషం కంటే ప్రమాదకరమైన మద్యాన్ని ఏరులై పారించి 30వేలమంది అమాయకుల ప్రాణాలను బలిగొన్నారు.. వేలకోట్ల రూపాయలు దోచుకొని రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వెళ్లిపోయారని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప మహానాడు వేదికపైనుంచి లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలనుద్దేశించి గురువారం యువనేత లోకేష్ మాట్లాడుతూ... మనకి అధికారం కొత్త కాదు, ప్రతిపక్షం కొత్త కాదన్నారు. కానీ 2019 నుండి 2024 వరకూ విధ్వంస పాలన ఎదుర్కొన్నాం. ప్రశ్నిస్తే కేసులు, పోరాడితే అరెస్ట్. మన అధినేతను అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టారు. నాయకులు, కార్యకర్తలపై వేల కేసులు పెట్టి అరెస్టు చేశారు. నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసారు, హత్యలు చేసారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ప్రత్యర్థులు దాడి చేస్తున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత మన దమ్ము. గొడ్డలితో దాడి చేసినా, కత్తులదాడిలో తల నుండి రక్తం కారుతున్నా వెన్నుచూపకుండా ఈవీఎం మెషిన్‌కు సీల్ వేసే వరకూ పోలింగ్ బూత్ లో కూర్చున్న మంజులా రెడ్డి మన ధైర్యం. మెడపై కత్తి పెట్టి వాళ్ళ నాయకుడికి జై కొట్టమంటే జై చంద్రబాబు.. జై టీడీపీ అని ప్రాణాలు వదిలిన చంద్రయ్య మన స్ఫూర్తి. అరాచకులపై పోరాడి కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీనే మనకు ప్రేరణ. ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే పసుపు సైన్యమే మనబలం అని యువనేత లోకేష్ ఉద్ఘాటించారు.

### కడప మాస్ జాతర అదిరిపోయింది!

తిరుమల తొలిగడప దేవుని కడప... ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, అమీన్‌పీర్ దర్గా, మరియాపురం చర్చి నెలకొన్న పుణ్యభూమి కడప. పౌరుషం, ఆత్మీయతలను కలగలిపి మహిళలను గౌరవించిన గొప్పనేల కడప. కడప మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు సైన్యం గర్జించింది, దేవుని గడప కడపలో పసుపు పండగ జరుపుకోవడం మన అదృష్టం. 2024లో మాస్ విక్టరీ సాధించాం, రికార్డులు బద్దలు కొట్టాం... చరిత్రను తిరగరాసాం. 94 పర్సెంట్ స్ట్రైక్ రేట్...164 అవుటాఫ్ 175. ఇది కేవలం రికార్డ్ కాదు ఆల్ టైం రికార్డ్. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటుదెబ్బ. మన జెండా పీకేస్తాం అన్నారు ... వాళ్ల పార్టీ కార్యాలయానికి టు లెట్ బోర్డు పెట్టుకున్నారు. పార్టీ లేకుండా చేస్తామన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు ... ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేసారు... ఎన్నికల్లో ప్రజలు ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏ తప్పు చేయని మన అధినేతను అరెస్ట్ చేసారు... ప్రజలు వాళ్ళ నాయకుడిని ప్యాలస్‌లో పెట్టి తాళం వేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రులు, ఎమ్మెల్యేలు, 82 బ్యాచ్ సీనియర్ నాయకుల దగ్గర నుండి 2025 బ్యాచ్ జూనియర్లకు, ప్రజలకు, అందరి కంటే ముఖ్యంగా ఎత్తిన జెండా దించకుండా, మడమ తిప్పకుండా తెలుగుదేశం పార్టీకి కాపలా కాస్తున్న ప్రాణసమానమైన కార్యకర్తలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

### దేవుని కడప సాక్షిగా ప్రజలకు 4ప్రశ్నలు

దేవునికడప సాక్షిగా ఇక్కడి ప్రజలను నాలుగు ప్రశ్నలను అడగాలనుకుంటున్నా. 1). తల్లిని చెల్లిన మెడబట్టి బయటకు గెంటిదెవరు? 2). సొంత బాబాయిని గొడ్డలిపోటుతో లేపేసిందెవరు? 3). జె-బ్రాండ్స్ తో పేదల రక్తం తాగిందెవరు? 4). బల్లకింద రెడ్ బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరని లోకేష్ ప్రశ్నించారు.

### ఆరుశాసనాలే మన శ్వాస!

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్నారు అన్న ఎన్టీఆర్. అందుకే మనం ఆరుశాసనాలు తీసుకున్నాం. కడప మహానాడులో ఏకగ్రీవంగా ఆమోదించిన ఆరుశాసనాలను పొలిట్‌బ్యూరో సభ్యుడి నుంచి సామాన్య కార్యకర్త వరకు శ్వాసగా భావించి చిత్తశుద్ధితో అమలుకు కృషిచేయాలి. తెలుగుజాతి - విశ్వఖ్యాతి, పేదలసేవలో - సోషల్ రీ ఇంజనీరింగ్, స్త్రీశక్తి, యువగళం, అన్నదాతకు అండగా, కార్యకర్తే అధినేత.. వీటి అమలుకు అందరం కలిసి కృషి చేద్దాం మనకు రాష్ట్రప్రజలు, ప్రజల ముఖాల్లో చిరునవ్వు, వారి సంతోషమే ముఖ్యం. ఇందుకోసం అహర్నిశలు కష్టపడి ప్రజల మనసు గెలుద్దాం. సమస్యలుంటే ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించుకోవాలి. స్థానికంగా సాధ్యం కాకపోతే మా దృష్టికి తీసుకువస్తే మేమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం.

రాజమండ్రి జైలులో చంద్రబాబును చూసినపుడు చాలా బాధేసింది. అలిపిరిలో ఆయనను చంపేందుకు బాబు పేల్చారు. ప్రజలకు అండగా నిలచేందుకే భగవంతుడు ఆయనను ఈనాడు మన ముందుంచారని లోకేష్ అన్నారు.

### సీబీఎన్ అంటే ఒక బ్రాండ్

తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది మన బ్రాండ్ సీబీఎన్. అప్పుడు ఐటీ ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్ ఇప్పుడు అమరావతి. అప్పుడు రూ.200 పెన్షన్‌ను రూ. రెండు వేలు చేసింది మన సీబీఎన్...ఇప్పుడు పెన్షన్‌ను రూ.నాలుగు వేలు చేసింది మన సీబీఎన్. అన్న క్యాంటీన్లు, డ్వాక్రా, దీపం, పేదల చిరునవ్వు మన సీబీఎన్. సీబీఎన్ అంటే డెవెలప్మెంట్, సంక్షేమం, మానవత్వం. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు ట్రెండ్ సెట్ చేస్తారు. సినిమా స్క్రీన్ అయినా పొలిటికల్ స్క్రీన్ అయినా ఆయనే లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, ఆయనే కృష్ణుడు, ఆయనే భీముడు, ఆయనే అర్జునుడు, ఆయనే కర్ణుడు, ఆయనే ప్రజల గుండెల్లో దేవుడని లోకేష్ కొనియాడారు.

### దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్

పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. రూ.2 కే కిలో బియ్యం, పెన్షన్, రూ.50 కే హార్స్ పవర్ విద్యుత్, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్ పట్వారి విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు. అభివృద్ధి అయినా, సంక్షేమం అయినా ఎన్టీఆర్ ఒక బ్రాండ్. విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవం అని లోకేష్ అన్నారు.

### రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే కూటమి ఏర్పాటు

రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కూటమి ఏర్పడింది. ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవనన్న, మన చంద్రన్న జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి కలిసి పనిచేసారు. ప్రజలు కూటమిని ఆశీర్వదించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నాం.

- (మిగతా వివరాలు 6లో)





## ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే..

# పసుపు సైన్యమే మనబలం

(5వ పేజీ తరువాయి)

పూర్తిగా మంచానికే పరిమితం అయిన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. నేను ఈ వేదిక మీద నుండి వైసిపి వాళ్ళను ప్రశ్నిస్తున్నా.. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి మీకు ఎన్ని ఏళ్ళు పట్టింది.. 5 ఏళ్ళు పట్టింది. దీపం పథకంలో 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు తెరిచాం. పేద వాళ్లు కడుపునిండా భోజనం చేయడం కూడా జగన్ మోహన్ రెడ్డికి ఇష్టం ఉండదు అందుకే అప్పుడు అన్న క్యాంటీన్లు మూసేసారని లోకేష్ విమర్శించారు.

### త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తాం. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తున్నాం. రాయలసీమను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, హార్టీ కల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సిబిజి ప్లాంట్లు, ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వా అభివృది చేస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, మెడికల్ ఎక్విప్మెంట్ తయారీ, ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ రాబోతున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. ఇప్పటికే రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 6 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. యువగళం పాదయాత్ర సమయంలో రాయలసీమ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూశాక ఈ కడప గడ్డపైనే మిషన్ రాయలసీమ ప్రకటించా. అప్పుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులంతా కూటమికి సహకరించారు. వారి సమస్యలన్నీ ఒక పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని యువనేత లోకేష్ తెలిపారు.

### తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత!

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. దేశంలో ఏ పార్టీ ఇవ్వని గౌరవం టీడీపీ కార్యకర్తలకు ఇస్తుంది. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి కోటి మంది సభ్యులు లేరు. సభ్యత్వంలో కూడా మన రికార్డులు ఎవ్వరూ బ్రేక్ చెయ్యలేరు. కార్యకర్తలకు 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నది ఒక్క టీడీపీ మాత్రమే. ఫ్యాక్షన్‌లో చనిపోయిన కార్యకర్తల పిల్లలు తిరిగి ఫ్యాక్షన్ వైపు వెళ్ళకూడదని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి చదివిస్తోంది మన సీబీఎన్. విద్య, వైద్యం, స్వయం ఉపాధి ఇలా రూ.140 కోట్లు కేవలం కార్యకర్తల సంక్షేమం కోసం ఖర్చు చేసింది టీడీపీ. నేను స్వయంగా వైసీపీ బాధిత కార్యకర్తల కుటుంబాలను కలుస్తున్నాను. వారి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా. వారికి పార్టీ అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

### పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం

నామినేటెడ్ పదవులు అన్నీ ఒక్క పద్ధతి ప్రకారం ఇస్తున్నాం. మన అధినేత చంద్రబాబు, నేను ఏ ప్రభుత్వ కార్యక్రమం పెట్టుకొని జిల్లాలకు వచ్చినా ఇచ్చిన మాట ప్రకారం ముందు ఉత్తమ కార్యకర్తలు, ఆ తరువాత కార్యకర్తలను కలిసిన తరువాతే ప్రభుత్వ కార్యక్రమాలు పెట్టుకుంటున్నాం. నేను సీనియర్లను, జూనియర్స్‌ను గౌరవిస్తాను. కానీ పనిచేసేవారినే ప్రోత్సహిస్తా. ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు భాగస్వామ్యం అవ్వాలి. మనం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లో చర్చ చెయ్యాలి. అధికారంలో ఉన్నప్పుడు కాదు.. ప్రతిపక్షంలోనూ జగన్‌ను వాళ్ళ నాయకులు, కార్యకర్తలు కలవలేరు. కార్యకర్తల కోసం మా ఇంటి ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి. నో.. డోర్స్ క్లోజ్డ్. అది వైసీపీకి టీడీపీకి తేడా అని లోకేష్ వివరించారు.

### రాష్ట్రం కోసం కలిసే ముందుకు సాగుతాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ మన రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తున్నారు. మనం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. మనకు అహంకారం ఉండకూడదు, అహంకారం విర్రవీగిన గత పాలకుల 151 సీట్లు 11 అయ్యాయి. అందుకే నేల మీద ఉండి ప్రజలకు సేవ చెయ్యాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే పనిచేయాలి. చిన్న కుటుంబంలోనే సమస్యలు ఉంటాయి. కూటమి అన్న తరువాత చిన్న చిన్న సమస్యలు ఉండటం సహజం. ఇగోలు పక్కన పెట్టి అందరిని కలుపుకొని పనిచేయాలి. రాసిపెట్టుకోండి.. విడాకులు ఉండవు. రాష్ట్రం బాగుపడాలి, ప్రజలు సంతోషంగా ఉండాలి అంటే మనం కలిసి ఉండాల్సిందేని లోకేష్ స్పష్టం చేశారు.

### ప్రభుత్వ కొనసాగింపుతోనే ప్రగతి!

మహానాడు వేదికగా నేను ప్రజలకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాలని అనుకుంటున్నాను. గవర్నమెంట్ కంటిన్యుటీ.. ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. రాష్ట్ర విభజనతో కట్టుబట్టలతో బయటకు వచ్చి 2014 నుండి 19 వరకూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నాం. 2019లో ప్రభుత్వం మారడంవల్ల, ఒక సైకో ముఖ్యమంత్రివల్ల రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయి 30 ఏళ్ళు వెనక్కి పోయింది. అదే 19- 24 వరకూ మన ప్రభుత్వం కొనసాగి ఉంటే ఎటువంటి అభివృద్ధి జరిగేదో ఒక్కసారి ప్రజలంతా ఆలోచించాలి. గుజరాత్‌లో బీజేపీ వరుసగా 7 సార్లు గెలిచింది. ఒకే ప్రభుత్వం ఉండటం వలన గుజరాత్ ఎలా అభివృద్ధి చెందిందో చూడండి. ఒడిశాలో బిజూ జనతాదళ్ వరుసగా ఐదు సార్లు గెలిచింది. ఆ రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి చెందింది. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ చంద్రబాబు నేతృత్వంలో ఒకసారి వరుసగా రెండుసార్లు విజయం సాధించాక ఎంతటి అభివృద్ధి సాధించిందో మీకందరికీ తెలుసు. అందుకే ప్రభుత్వ కొనసాగింపు అనేది చాలా ముఖ్యం. దీని గురించి రాష్ట్రవ్యాప్త చర్చ జరగాలి. ప్రభుత్వ కొనసాగింపు ఉంటే పెట్టుబడి పెట్టే వారికి నమ్మకం ఉంటుంది. మన యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని లోకేష్ పేర్కొన్నారు.



### రెడ్ బుక్ అంటే ఏమిటో అర్థమైందా రాజా?!

రెడ్ బుక్ పేరుచెప్పగానే ఒకడికి గుండెపోటు వచ్చింది, మరొకడు బాత్రూమ్‌లో కాలు జారిపడ్డాడు, ఇంకొకడు ఏమయ్యాడో మీరందరికీ తెలుసు, అర్థమైందా రాజా? రెడ్ బుక్ అంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలుచేయడమే. అంతా రెడ్ బుక్.. రెడ్ బుక్ అని ఏడుస్తున్నారు. ఎవరైతే చట్టాలను ఉల్లఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారో వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం అని చెప్పాను. ఇప్పుడు రెడ్ బుక్ అదే చేస్తోంది. రెడ్‌బుక్ కాదు రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదు. ఒక పద్ధతి ప్రకారం వాళ్ళు చేసిన తప్పులను ఎస్టాబ్లిష్ చెయ్యాలి. దానికి సమయం పట్టొచ్చు. కానీ శిక్ష తప్పదు. ఎవ్వరూ తప్పించుకోలేరు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు మనం అంతా డెవెలప్‌మెంట్ బుక్ మీద దృష్టి పెట్టాలి. మనకి ప్రజలు ముఖ్యం,వారి సంతోషం ముఖ్యం. వాళ్ళు చేసిన తప్పులు మనం చెయ్య కూడదు. అనవసరమైన కామెంట్స్ వద్దు. వాళ్ళని ఒక్క మాట కూడా అనొద్దు. వాళ్ళకి మనకి తేడా ప్రజలు గమనించారని యువనేత నారా లోకేష్ అన్నారు.







చైతన్యరథం





# కడప మహానాడు సూపర్ సక్సెస్

**- వివిధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు యువనేత లోకేష్ అభినందనలు**

కడప (చైతన్యరథం): కడపలో 3 రోజులపాటు పసుపు పండుగ మహానాడును విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన మహానాడు కమిటీల సభ్యులు, పార్టీనాయకులు, కార్యకర్తలందరికీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వెల్లువలా తరలివచ్చిన పసుపు సైన్యానికి, ఆత్మీయ ఆతిధ్యం ఇచ్చిన కడప ప్రజానీకానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే 40ఏళ్లపాటు పార్టీని ముందుకు నడిపించే ఆరుశాసనాల ఆవిష్కరణకు రాజకీయ చైతన్యానికి మారుపేరైన కడప గడప వేదిక కావడం శు భశూచకంగా భావిస్తున్నానన్నారు. కడప మహానాడు ఇచ్చిన స్ఫూర్తితో తెలుగుజాతిని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తానని యువనేత లోకేష్ స్పష్టం చేశారు.







## పరుగుల రాణికి అభినందనలు

**జ్యోతి గోల్డ్‌మెడల్ సాధించడంపై సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): 26వ ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన తెలుగు క్రీడాకారిణి జ్యోతి యర్రాజీకి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అభినందనలు తెలిపా రు. ఈమేరకు ఎక్స్‌వేదికగా పోస్టు పెడు తూ..'మహిళల 100మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణంసాధించిన భారతదేశపు అత్యంత వేగవంతమైన మహిళా హర్డిలర్, తెలు గు బిడ్డ జ్యోతియర్రాజీకి అభినందనలు. దక్షిణ కొరియాలోని గుమిలో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సాధించిన విజయంతో.. దేశం, ఆంధ్ర ప్రదేశ్ గర్వపడేలా చేశారు. భవిష్యత్తు లో ఆమె మరిన్ని విజయాలు కొనసా గించాలని కోరుకుంటూ.. విజేతకు అభినదనలు' అని పేర్కొన్నారు.

# సీమలో అభివృద్ధి చంద్రబాబు చలవే

- **యువనేత లోకేష్ యుగగళం స్ఫూర్తితోనే కూటమికి అధికారం**
- **పది నెలల్లోనే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**
- **జగన్ రెడ్డి ఇక పార్టీని మూసెయ్యాల్సిందే**
- **మహానాడు బహిరంగసభలో కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత**



కడప (చైతన్యరథం): సీఎంగా చంద్రబాబు హయాంలోనే రాయలసీమ అభివృద్ధికి నోచుకుందని రాష్ట్ర మంత్రి ఎస్ సవిత అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఒకప్పుడు రాయలసీమను ఫ్యాక్షన్ సీమగా పిలిచేవారన్నారు. కడప జిల్లా అంటే బాంబులు, హింస, ప్రాణాలతో బయటపడటం కష్టమనే భయం ప్రజల్లో నెలకొని ఉండేది. అలాంటి క్లిష్ట సమయంలో, విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడిగా నిలిచారు. పరిశ్రమల సృష్టికర్తగా, అభివృద్ధి దిశగా రాయలసీమను మలిచారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర మహిళలకు భద్రత, యువతకు భరోసా, కార్యకర్తలకు స్ఫూర్తిని అందించింది. మీకు నేను ఉన్నాను.. అంటూ కార్యకర్తలను భుజస్కంధాలపై ఎత్తుకుని లోకేష్ ముందుకు నడిపించారు. లోకేష్ యువగళం పాదయాత్ర వైఎస్సార్‌సీపీ శిబిరంలో భయాందోళనలను రేకెత్తించింది. ఈ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కడప మహానాడులో ప్రజలు చూపిన ఉత్సాహం వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ రెడ్డికి స్పష్టమైన సందేశం ఇస్తోంది. వారు పార్టీని మూసివేయాల్సిన సమయం ఆసన్నమైంది. జగన్ రెడ్డి ఈ ఉత్సాహాన్ని చూసి ఆందోళనలో పిచ్చికూతలు కూస్తున్నారు. కూటమి ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది, ఇది ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది. జగన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రశ్నిస్తున్నారు, కానీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లోని పథకాలను మాత్రమే కాక, ఆ పథకాల్లో లేని అనేక ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలు చేసింది. చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేస్తూ, రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపిస్తోందని మంత్రి సవిత అన్నారు.

చైతన్యరథం



















# కడప గడపలో దిగ్విజయంగా మహానాడు

- సహకరించిన అందరికీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధన్యవాదాలు



కడప (చైతన్యరథం): కడప గడపలో నిర్వహించిన తెలుగుదేశం పండుగ మహానాడుకు గొప్ప విజయం చేకూర్చిన అందరికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మహానాడు తెలుగు దేశం పార్టీ చరిత్రలోనే కాదు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ మహోన్నత ఘట్టంగా భావిస్తున్నానన్నారు. ఈ మహానాడును ఇంతగా విజయవంతం చేసిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సభ్యులు, విలేఖరులు, అందరికీ ధన్య వాదాలు తెలుపుతున్నానన్నారు. ముఖ్యంగా ఇంత గొప్ప సభ జరిగేందుకు సహకరించిన కడప ప్రజలకు, వారి ఆత్మీయతకు, వారి ఆతిథ్యానికి పల్లా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# గాలికి పట్టిన గతే జగన్‌కూ..

- చంద్రబాబు అనుభవం, లోకేష్ యువనాయకత్వంలో ప్రగతి బాటలో ఏపీ పరుగులు
- యువనేత ఆరు శాసనాలు భవిష్యత్‌లో పార్టీకి మార్గనిర్దేశకాలు
- కడప జిల్లా అభివృద్ధికి టీడీపీ కృషి
- మహానాడు బహిరంగసభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



కడప (చైతన్యరథం): నేడు గాలి జనార్దన్ రెడ్డికి పట్టిన గతే అవినీతి, అక్రమాలకు పాల్పడిని జగన్‌రెడ్డికి కూడా పడుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. యువనేత నారా లోకేష్ యువనాయకత్వం, దార్శనికుడు చంద్రబాబు అనుభవతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి మార్గంలో పరుగులు తీయిస్తామని ఉద్ఘాటించారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో పల్లా మాట్లాడుతూ కడప మహానాడు బహిరంగ సభలో ప్రజలు చూపిన ఆదరణ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) గొప్పతనాన్ని సూచిస్తుందన్నారు. ఈ సభలో మన యువనాయకుడు నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఆరు శాసనాల గురించి ప్రజలకు తెలియజేశాం. టీడీపీ వ్యవస్థాపకుడు, అన్న ఎన్టీఆర్ "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే నినాదంతో పార్టీని స్థాపించి, అనేక విజయాలు సాధించారు. నారా చంద్రబాబు నాయుడు గత 40 సంవత్సరాలుగా పార్టీని తన భుజస్కంధాలపై మోస్తూ సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ మూల సిద్ధాంతాలను కాలానుగుణంగా మార్పు చేస్తూ, సమాజాన్ని శాసించే విధంగా భవిష్యత్తుకు మన యువనాయకుడు నారా లోకేష్ బంగారు బాట వేస్తున్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరు సిద్ధాంతాలు టీడీపీ దిశానిర్దేశం చేస్తున్నాయి. మొదటి సిద్ధాంతం "తెలుగు జాతి విశ్వఖ్యాతి".. ద్వారా తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండవ సిద్ధాంతం యువగళం.. ద్వారా యువతకు ప్రాధాన్యత ఇవ్వడం, వారికి సాధికారత కల్పించడం. మూడవ సిద్ధాంతం అన్నదాతకు అండగా..ద్వారా రైతులను రాజులుగా గౌరవించి, వారి బాగోగుల కోసం అనేక తరాల పాటు కృషి చేయడం. నాల్గవ సిద్ధాంతం స్త్రీ శక్తి.. ద్వారా మహిళలకు టీడీపీలో సముచిత స్థానం కల్పించడం, వారిని గౌరవించడం.

ఐదవ సిద్ధాంతం పేదల సేవలో.. ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు అందించడం. ఆరవ సిద్ధాంతం కార్యకర్తే అధినేత.. ద్వారా కార్యకర్తలకు అండగా నిలిచి, వారి బాగోగులను చూసేందుకు, వారిని రక్షించేందుకు టీడీపీ సిద్ధంగా ఉందని నిరూపించడం. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి, ప్రజలను మభ్యపెట్టి, అక్రమాలకు పాల్పడింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి, కేసులను మాఫీ చేసుకునే ప్రయత్నాలు చేసిన వైఎస్ జగన్ రెడ్డికి కూడా గాలి జనార్దన్ రెడ్డికి గతి పట్టే రోజు దగ్గరలోనే ఉంది. "న్యాయం ఆలస్యం కావచ్చు, కానీ ఎప్పటికీ ఓడిపోదు" అనే మన అధినేత చంద్రబాబు సూక్తి నిజం కానుంది.

గతంలో గాలి జనార్దన్ రెడ్డి అక్రమాలను టీడీపీ బయటపెట్టినట్లే, జగన్ రెడ్డి అక్రమాలను కూడా బయటపెడతామని స్పష్టం చేస్తున్నాం. కడప జిల్లా అభివృద్ధి కోసం టీడీపీ కృషి చేస్తోంది. విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉన్నట్లే, కడపలో కూడా స్టీల్ ప్లాంట్ స్థాపించేందుకు చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. త్వరలోనే కడపలో స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రెండుసార్లు కాపాడి, రూ.11,400 కోట్లు తీసుకొచ్చి దానికి ప్రాణం పోసిన చంద్రబాబు, ఇప్పుడు కడపలో కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తారు. నారా లోకేష్ యువ నాయకత్వం, చంద్రబాబు అనుభవంతో, 5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

# చంద్రబాబు పాలనలోనే సీమలో అభివృద్ధి వెలుగులు

- ఈ ప్రాంతానికి జగన్‌రెడ్డి చేసిందేమీ లేదు
- నమ్మకానికి, విశ్వాసానికి నిదర్శనం చంద్రబాబు, లోకేష్
- మహానాడు బహిరంగసభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు పాలనలోనే రాయలసీమ రతనాల సీమగా మారుతుందని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్లనే గత ఎన్నికల్లో జిల్లాలో 10సీట్లకు ఏడు స్థానాలను గెలిచామన్నారు. నేడు చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షిం గా ఉంది. ఈ ప్రాంతం నుండి నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమీ లేదు. టీడీపీ కార్యకర్తలను హింసించడం, హత్యారాజకీయాలు చేయడం తప్ప జగన్‌రెడ్డి మరేమీ చేయలేదు. నమ్మకాని కి, విశ్వాసానికి చంద్రబాబునాయుడు, నారాలోకేష్ నిదర్శనం. వైఎస్ కుటుం బం దగ్గర ఉంటే చివరకు మాకు దక్కింది హింసే.. వారు ఎవరినీ పోత్ర హించలేదు.ఈరోజు వారిని వ్యతిరేకించి టీడీపీలోకి వచ్చి ముగ్గురం ఎమ్మెల్యేలం అయ్యామనే విషయాన్ని ప్రజలు గమ నించాలి. మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు, లోకేష్ ఉంటేనే ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుంది. అన్న ఎన్టీఆర్ శంకు స్థాపనచేసిన హంద్రి-నీవా, గాలేరు - నగిరి ప్రాజెక్ట్‌లను ఒక రూపానికి తెచ్చి న ఘనత చంద్రబాబుకే దక్కు తుంది. చంద్రన్న పాలనలోనే రాయల సీమ సిరుల సీమగా మారుతుందని మంత్రి మండిపల్లి విశ్వాసం వ్యక్తం చేశారు.

# విజనరీకి నిలువెత్తు రూపం చంద్రబాబు

- ఆయన సారథ్యంలో అభివృద్ధిలో అగ్రస్థానానికి రాష్ట్రం
- యువనేత లోకేష్ యువగళంతో పార్టీకి పునరుత్తేజం, కూటమికి అధికారం
- లోకేష్ ఆరు సిద్ధాంతాలు.. భవిష్యత్‌కు బంగారుబాటలు
- మహానాడు బహిరంగసభలో హెూంమంత్రి అనిత

కడప (చైతన్యరథం): విజనరీ లీడర్ చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకెళుతోందని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మహానాడులో యువనేత లోకేష్ ప్రతిపాదించిన ఆరు సిద్ధాంతాలు భవిష్యత్‌లో కీలకభూమిక పోషించనున్నాయన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి అనిత మాట్లాడుతూ కడప గడ్డపై ప్రతి కార్యకర్తకు పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

కడప గడ్డ తెలుగు దేశం పార్టీ అడ్డా అని చంద్రబాబు నిరూపించారు. ఇక్కడ మహానాడు జరుపుకుందామని చంద్రబాబు, యువనేత నారా లోకేష్ కంకణం కట్టుకుని దిగ్విజయంగా నిర్వహించారు. రాబోయే 5 ఏళ్ల గురించి ఆలోచించే వారిని పొలిటికల్ లీడర్ అంటారు, రానున్న 20 ఏళ్ల పాటు రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించేవాడిని విజనరీ లీడర్ అంటారు. ఆ విజనరీకి ఆరు అడుగుల నిలువెత్తు రూపమే చంద్రబాబు. 75 ఏళ్ల వయసు, 40 ఏళ్ల రాజకీయ అనుభవం, దూరదృష్టితో 2047 నాటికి మన రాష్ట్రం అభివృద్ధిలో ముందుండాలనే ఆశయంతో ఆయన మన బిడ్డలు, వారి భవిష్యత్ కోసం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేవు. గంజాయి మార్గాన పట్టి ఉపాధి లేక యువత ఇబ్బంది పడ్డారు. రౌడీ రాజకీయాలు చేస్తున్న సమయంలో... ఒక బిడ్డ రోడ్డుపైకి వచ్చాడు. తల్లిని అవమానించారు, తండ్రిని జైలుకు పంపించారు. అదరలేదు బెదరలేదు, యువగళం పేరుతో నేను చేయగలనని 9 నెలల కాలంలో పార్టీకి పునరుత్తేజం తెచ్చి, కూటమిని అధికారంలోకి తీసుకొచ్చిన నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. మహానాడుకు ముందు కూడా వర్షం పడింది. వైసీపీ వాళ్లు డ్యాన్సులు వేశారు మహానాడు జరగదని. అయితే చంద్రబాబు సంకల్పం ముందు అవన్నీ దిగదుడుపే అయ్యాయి. ప్రకృతి సహకరించి ఇప్పుడు ఇంత చల్లగా ఆశీర్వదించింది. ఇదీ దేవుడి స్క్రిప్ట్ అంటే. ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధిని గాలికొదిలేసి కక్ష సాధింపుల రాజకీయం చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై అనేక కేసులు పెట్టారు, అభివృద్ధి లేదు, 20 ఏళ్ల వెనక్కి వెళ్లాం. శాంతి భద్రలపై పట్టులేదు, భద్రతపై అవగాహన లేదు. నేడు చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు కాబట్టే అనేక కంపెనీలు ఏపీకి వస్తున్నాయి. రాయలసీమలో ఫ్యాక్షన్‌ను పారదోలి కత్తిపట్టిన చేతికే ఉపాధి చూపించారు.



రాయలసీమలో ఉన్న ప్రతి మహిళ ఇంట్లో చంద్రబాబు ఫొటో పెట్టుకోవాలి. నేడు రాయలసీమకు కియా, శ్రీ సిటీ, హీరో వంటి కంపెనీలు తెచ్చారు మన చంద్రబాబు. మహానాడులో లోకేష్ చేసిన 6 శాసనాలు 2047 నాటికి రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించచోతున్నాయి. ఇవే పునాదులు కాబోతున్నాయి, కార్యకర్తే అధినేత అని ఏ రాజకీయ పార్టీ అనలేదు. గత ఎన్నికల్లో ప్రజలు కూటమిని గెలిపించుకొని కడప స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నారు. ఆరు శాసనాలను గ్రామ గ్రామాన వెళ్లి చెప్పే బాధ్యత మేం తీసుకుంటాం. 2047 విధానాలపై పనిచేయండి... గుంటనక్కలు పార్టీలో చేరకుండా చూసే బాధ్యత కూడా మనదే. మళ్లీ ఐదేళ్ల తర్వాత నేను వస్తానని కలలు కనేవారికి ఫుల్ స్టాప్ పెట్టేదాం. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే పనిచేయాలని మంత్రి అనిత పిలుపు ఇచ్చారు.


యువతే భవిత
మహారాణులు

చైతన్యరథం

# ఏపీకి మరో జాతీయరహదారి ప్రాజెక్ట్

- ప్రధాని మోదీకి కేంద్రమంత్రి రామ్మోహన్ ధన్యవాదాలు
- మహానాడులో రాజకీయ తీర్మానంపై ప్రధానికి నివేదన



పాట్నా (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు మరో జాతీయ రహదారి ప్రాజెక్ట్‌ను కేటాయించినందుకు ప్రధాని మోదీకి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆపరేషన్ సిందూర్‌కు పూర్తి మద్దతు తెలుపుతూ టీడీపీ మహానాడులో ఆమోదించిన రాజకీయ తీర్మానం వివరాలను ప్రధానికి రామ్మోహన్‌నాయుడు నివేదించారు.

ఆంధ్రప్రదేశ్ మౌలిక వృద్ధికి మరో కీలక నిర్ణయం తీసుకున్న కేంద్రం.. కడప జిల్లా బద్వేల్ నుండి నెల్లూరు జిల్లా గురువిందపూడి వరకు 4 లేన్ల హైవే నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి తోడ్పాటు అందించేలా రూ.3653 కోట్లతో నిర్మించనున్న ఈ జాతీయ రహదారిని నిర్మించనున్నారు.

ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, బుధవారం బీహార్ రాజధాని పాట్నాలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై ఈ జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల ప్రధానమంత్రికి ఉన్న నిబద్ధతను ఈ నిర్ణయం స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు ఇది నిదర్శనమన్నారు. ఎన్‌హెచ్-67గా పిలిచే ఈ హైవే కారిడార్ (బద్వేల్) నుండి ఎన్‌హెచ్-16 (గురువిందపూడి) వరకు 108 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. కృష్ణపట్నం పోర్ట్‌కు ప్రయాణ దూరాన్ని సగానికి తగ్గించే ఈ మార్గం, రాష్ట్రంలోని మూడు ప్రధాన పారిశ్రామిక కారిడార్లను కలుపుతుందని అధికారులు తెలిపారు. అంతే కాకుండా ఈ ప్రాజెక్ట్ 43 లక్షల ఉపాధి దినాలను కలిగించనున్నట్లు అంచనా.

### మహానాడు తీర్మానంపై ప్రధానికి నివేదిక

మరోవైపు, ఈ నెల 27న జరిగిన టీడీపీ మహానాడులో తీసుకున్న ముఖ్యమైన రాజకీయ తీర్మానాన్ని కూడా ప్రధానమంత్రికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానం ద్వారా టీడీపీ 'ఆపరేషన్ సింధూర్'కు పూర్తి మద్దతును ప్రకటించింది. దేశాన్ని రక్షించే సైన్యం కోసం మేము నిలబడతాం. ప్రధాన మంత్రి మోదీ నాయకత్వానికి టీడీపీ సంపూర్ణంగా మద్దతిస్తున్నది.. అంటూ ఈ తీర్మానాన్ని మహానాడులో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి, మంగళవారం పాట్నాలో ప్రధానికి అధికారికంగా తెలియజేశారు.

# ఫ్రీమాంట్‌లో 'మినీ మహానాడు' గ్రాండ్ సక్సెస్

టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత, నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలతో పాటు 'మినీ మహానాడు-2025' కార్యక్రమం కాలిఫోర్నియాలోని ఫ్రీమాంట్‌లో ఉత్సాహంగా ముగిసింది. బే ఏరియాలోని భీమవరం రుచులు బాంకెట్ హాల్‌లో బుధవారం రాత్రి 7 గంటలకు మొదలైన ఈవెంట్‌ను నెవర్ బిఫోర్.. ఎవర్ ఆఫ్టర్ అన్న రీతిలో ఎన్నారై టీడీపీ నేత శ్రీకాంత్ దొడ్డపనేని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తర్వాత అన్న ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు వర్చువల్‌గా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ, ఎన్నారై ఎంపవర్‌మెంట్ అండ్ రూరల్ పావర్టీ ఎలిమినేషన్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజు, వేమూరు టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద బాబు, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి, టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుచ్చి రాంప్రసాద్, తెలుగు మహిళ మాజీ అధ్యక్షురాలు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, టీడీపీ మాజీ నేత, ఎన్టీఆర్ వీరాభిమాని ఎల్ రమణ, ఎన్నారై టీడీపీ అధ్యక్షులు, ఏపీ ఎన్నార్టీ ఛైర్మన్ డాక్టర్ రవి వేమూరు, ఎన్నారై టీడీపీ యూఎస్ఏ కో ఆర్డినేటర్ జయరాం కోమటి తదితరులు గెస్ట్ స్పీకర్లుగా వర్చువల్‌గా హాజరయ్యారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఎన్నారైలు తరలిరావడం సంతోషంగా ఉందని జయరాం కోమటి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతి సత్తా చాటడానికి కారణం ఎన్టీఆర్ అని ప్రశంసించారు. అన్న ఎన్టీఆర్ అడుగు జాడల్లో నడిచిన చంద్రబాబు ఐటీ రంగానికి ఊతమిచ్చారని, అందుకే ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంపై తెలుగు వారు చెరగని ముద్ర వేశారని అన్నారు. అమెరికాలో మినీ మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందని డాక్టర్ రవి వేమూరు అన్నారు. తెలుగు జాతి తలెత్తుకొని తిరిగేలా చేసిన ఘనత ఎన్టీఆర్‌దని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ ఆశయాల సాధనకు తమవంతు కృషి చేస్తామని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అడుగుజాడల్లో నడుస్తామన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధికి ఎన్నారైలు తమవంతు సహకారం అందిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. భవిష్యత్తులో ఏవిధమైన సహాయసహకారాలు అందించబోతున్నారు అన్న విషయాలపై ఎన్నారైలతో మాట్లాడారు. ఎన్నారైలు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అయిన అన్న ఎన్టీఆర్ వల్లే బీసీలకు రాజ్యాధికారం దక్కిందని ఎంపీ పంచలింగాల నాగరాజు అన్నారు. బీసీలకు బ్యాక్



బోన్‌గా నిలిచిన పార్టీ టీడీపీ అని, సీఎం చంద్రబాబు సారథ్యంలో ఎన్టీఆర్ ఆశయాల సాధనకు పాటుబడతామన్నారు. మంత్రి నారా లోకేశ్‌ను టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చూడాలని కోరుకుంటున్నామని తిరునగరి జ్యోత్స్న అన్నారు. ఆంధ్రాలో జరిగిన మహానాడులో ప్రత్యక్షంగా, అమెరికాలో జరిగిన మినీ మహానాడులో వర్చువల్‌గా పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రాలో జరిగినట్లుగానే అమెరికాలో కూడా మినీ మహానాడును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసి సక్సెస్ చేశారని ప్రశంసించారు. అమెరికాలోని మినీ మహానాడులో పాల్గొనడం సంతోషంగా ఉందని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చిత్తూరు జిల్లా తుడా పరిధిలో జరిగిన భూకబ్జాలకు సంబంధించి ఎన్నారైలకు ఏవైనా సమస్యలుంటే తన కార్యాలయాన్ని సంప్రదించాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తాను కూడా ఒకప్పుడు ఎన్నారైనేనని బుచ్చి రాంప్రసాద్ అన్నారు. బ్రాహ్మణ కమ్యూనిటీ కోసం పార్టీపరంగా పలు కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేయబోతున్నామని తెలిపారు. మంత్రి లోకేష్ ప్రతిపాదించిన 6 శాసనాలు తెలుగుజాతి విశ్వఖ్యాతి, యువగళం, స్త్రీ శక్తి, పేదల సేవల్లో సోషల్ రీఇంజనీరింగ్, అన్నదాతకు అండగా, కార్యకర్తే అధినేత, సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమానికి ఎన్నారైల సహకారం, ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి... వంటి 8 అంశాలతో ఎన్నారై టీడీపీ నేత శ్రీకాంత్ దొడ్డపనేని తీర్మానం ప్రవేశపెట్టారు. తీర్మానానికి సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి టీడీపీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. ఆ ఆరు సూత్రాల అమలుకు, పీ-4 కార్యక్రమానికి తమవంతు సహాయసహకారాలు అందిస్తామని ఎన్నారై టీడీపీ నేతలు, ఎన్నారై టీడీపీ కార్యకర్తలు, ఎన్నారై టీడీపీ అభిమానులు ప్రతిజ్ఞ చేశారు. లాంగ్ వీకెండ్ తర్వాత వచ్చిన వర్కింగ్ డే రోజున జరిగిన మినీ మహానాడుకు అనూహ్యమైన స్పందన వచ్చిందని, భారీ సంఖ్యలో ఎన్నారైలు తరలి రావడం సంతోషాన్నిచ్చిందని శ్రీకాంత్ దొడ్డపనేని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ప్రత్యక్షంగా, వర్చువల్‌గా హాజరైన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వెంకట్ అడుసుమల్లి, శశి దొప్పలపూడి, మురళి గొడవర్తి, చంద్ర గుంటుపల్లి, సురేష్ పోతినేని, సుబ్బా యంత్ర, భాస్కర్ వల్లభనేని, శివప్రసాద్ పరుచూరి, లక్ష్మణ్ పరుచూరి, ఎంవి రావు, రాజ మహాదాస్, రవి ఆలపాటి, విజేత శ్రీనివాస్, నారాయణ రావరపు, సందీప్ ఇంటూరి, సుధీర్ ఉన్నం, తిరుపతిరావు వలివేటి, సతీష్ బొల్ల, ప్రకాష్ మద్దిపాటి, హరికృష్ణ గురజాల, శ్రీహర్ష యడ్లపాటి, వంశీ పాలడుగు, ఆదినారాయణ, నారాయణ రావరపు, బాలకృష్ణ కంతేటి, భరత్ ముప్పిరాల, అశోక్ మైనేని, రవికిరణ్ ఆలేటి, మోహన్ మల్లంపాటి, హర్ష యడ్లపాటి, నవీన్ కొడాలి, సాగర్ దొడ్డపనేని, రహరి మర్నేని మరియు హరిబాబు బొప్పుడి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి మరోపేరు చంద్రబాబు

- ఎన్టీఆర్ ఆశయాలను మరింతగా ముందుకు తీసుకెళుతున్న యువనేత లోకేష్
- తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన నేత ఎన్టీఆర్
- టీడీపీ అంటే బడుగు, బలహీనవర్గాల పార్టీ
- మహానాడు బహిరంగసభలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప (చైతన్యరథం): అభివృద్ధికి పర్యాయపదం సీఎం చంద్రబాబు అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ తిరుమలేసుని తొలి గడపైన కడపలో టీడీపీ పెద్ద పండుగ మహానాడు జరగడం ఇది కడప జిల్లావాసులకు ఇచ్చిన గౌరవం అన్నారు. ఈ సభకు అశేషంగా వచ్చిన జనాలను చూస్తే... నేల ఈనిందా అన్నట్లుగా ఉంది. ఇసుక వేస్తే రాలనట్లు వచ్చిన అభిమానగణాన్ని చూస్తే కడప గడ్డ తెలుగుదేశం అభిమానుల అడ్డా అని రుజువైంది. ఈ జనసంద్రాన్ని చూస్తే నాకెంతో గర్వంగా ఉంది. తెలుగుదేశం పార్టీ తెలుగు వారి ఆత్మగౌరవ వేదిక సెగ నుండి పుట్టింది. టీడీపీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ. టీడీపీ క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన పార్టీ. తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన



వ్యక్తి అన్న నందమూరి తారకరామారావు. పింఛన్లు ఇచ్చి వృద్ధులకు భరోసాగా నిలిచిన పార్టీ టీడీపీ. రాయలసీమ కోసం ప్రాజెక్టులను ప్రారంభించి లక్షలాది మంది ప్రజల దాహార్తిని తీర్చిన పార్టీ. ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను మన ప్రియతమ యువనాయకుడు నారా లోకేష్ ముందుకు తీసుకెళ్తూ.. పరిపాలనలో, అభివృద్ధిలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చారు. చంద్రబాబు అంటే పట్టుదల, క్రమశిక్షణ, నేర్పు, ఓర్పుకు నిదర్శనం. అభివృద్ధి అంటే నారా చంద్రబాబు నాయుడు పేరు గుర్తుకు వస్తుంది. పోలవరాన్ని పూర్తి చేసి కృష్ణా నీటిని బనకచర్ల వరకు తీసుకువస్తే రాయలసీమ అభివృద్ధిని ఆపే శక్తి ఎవరికి ఉండదు. చంద్రబాబు ఆలోచనల ప్రతిరూపమే నేటి ఐటీ విప్లవం. చంద్రబాబు ముందు చూపువల్లనే నేడు రాయలసీమ లాంటి కరువు ప్రాంతంలో ఎంతో మంది రైతు బిడ్డలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయ్యారు. టీడీపీ తరఫున నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడితే.. గంగిరెద్దులదని.. బుడబుక్కలదని తిట్టారు. మా ఇంటికొస్తామని బెదిరించారు. ఒక్కసారి ట్రై చేసి చూడండి. బుద్దా వెంగళరెడ్డి ఇంటి ఆడబిడ్డను. ఇంటికి రిటర్న్ వీల్‌చైర్‌లో పోతారని హెచ్చరిస్తే తోక ముడిచారు. టీడీపీ కార్యకర్తను టచ్ చేస్తే అదే వారి చివరి తప్పు అవుతుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. కడప ప్రజలకు నేను ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు మన నాయకుడు చంద్రబాబు నిధులు మంజూరు చేశారు. మన కడపను స్వచ్ఛ కడపగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఎన్నో దశాబ్దాలుగా కడపలోని బుగ్గవంక ప్రాజెక్ట్ ను పిచ్చి మొక్కలకు నిలయంగా మార్చారు.. దాన్ని శుభ్రం చేసి నేషన్ యోగా డేను అక్కడ మ్యాట్లు వేసుకుని చేస్తాం. కడప ప్రజల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ముందుకు వెళుతుందని మాధవి రెడ్డి స్పష్టం చేశారు.

## టీడీపీ హయాంలోనే సీమ అభివృద్ధి

- రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి

కడప (చైతన్యరథం): ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు టీడీపీ ప్రభుత్వాలే రాయలసీమ సమగ్రాభివృద్ధికి బాటలు వేశాయని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగసభలో ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది ప్రముఖులు, కళాకారులు, కవులు, ఉద్యమకారులు పుట్టిన ఈ రాయలసీమ గడ్డమీద జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. 1983కు ముందు రాయలసీమ ప్రాంతాల కష్టలతో కునారిల్లుతూ, తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేని పరిస్థితిలో ఉండేది. అలాంటి పరిస్థితుల్లో ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించి రాయలసీమ ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం కృషి చేశారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం హంద్రీ నీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులు ప్రారంభించి తాగునీరు, సాగునీరు అందించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక పులివెందుల ప్రజల శ్రేయస్సుకు కృషి చేశారు. గతంలో పులివెందుల ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి కనీసం ఒక్క



ఎకరాకు కూడా అదనంగా నీళ్లివ్వకుండా పులివెందుల ప్రజలను మోసం చేశారు. రాయలసీమ ప్రాంతాన్ని కూడా నాశనం చేసి కనీసం ఒక్క పరిశ్రమ కానీ, సాగునీటి ప్రాజెక్టు కానీ అభివృద్ధి చెయ్యలేదు. తెలుగు దేశం పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారు. కన్న తల్లి, సొంత చెల్లికే జగన్ మీద నమ్మకం లేక పక్క రాష్ట్రానికి వెళ్లి తలదాచుకున్నారు. సొంతపార్టీ నాయకుడికే జగన్ పై నమ్మకం లేక పార్టీ నుండి పక్కకు తప్పుకున్నారు. మరోసారి రాక్షసపాలనకు అవకాశం ఇవ్వద్దని ప్రజలను ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి అభ్యర్థించారు.

## వైసీపీ పునాదులు కదిలించిన యువగళం

- చంద్రబాబు అనుభవం, లోకేష్ యువశక్తితో పార్టీకి నూతనోత్తేజం
- రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు



కడప (చైతన్యరథం): నారా చంద్రబాబు నాయుడు అనుభవం, నారా లోకేష్ యువ నాయకత్వం కలిసి తెలుగుదేశం పార్టీని నూతన శక్తితో ముందుకు తీసుకెళ్తున్నాయని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో చమర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలంతో నడిచే పార్టీ అన్నారు. ఈ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి నాయకుడిగా ఎదిగే అవకాశాలు అపారంగా ఉన్నాయి. సామాన్య కార్యకర్తగా నేను ఈ మహానాడులో మాట్లాడే అవకాశం పొందడం ఎంతో సంతోషకరం. నారా లోకేష్ యువగళం పాదయాత్ర తెలుగుజాతికి మార్గదర్శిగా నిలిచింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలు తీవ్ర భయాందోళనలను ఎదుర్కొన్నారు. వారి గొంతును నొక్కే ప్రయత్నాలు జరిగాయి. వీధుల్లో పార్టీ జెండా పట్టుకుని తిరిగే అవకాశం కూడా లేని దుస్థితి నెలకొంది. అలాంటి సమయంలో యువగళం పాదయాత్ర కార్యకర్తల భయాలను తొలగించి, వారిలో ధైర్యాన్ని నింపింది. యువగళం పాదయాత్ర వైఎస్సార్‌సీపీ పునాదులను కదిలించింది. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి వచ్చిన స్పందన వైసీపీ శిబిరంలో గుండెల్లో గుబులు పుట్టించింది. నేడు ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం పాకిస్తాన్ వైమానిక రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసి, యుద్ధ స్థావరాలను నాశనం చేసినట్లు, యువగళం కూడా వైసీపీ రాజకీయ కోటలను కూల్చివేసింది. ఈ స్ఫూర్తితో టీడీపీ పట్ల ప్రజల్లో అనుకూలత పెరిగింది, ఫలితంగా కూటమి ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నారా లోకేష్ టీడీపీ మూల సిద్ధాంతాలను విడనాడకుండా ఆరు సూత్రాలను ప్రవేశపెట్టారు. ఈ సూత్రాలు ప్రభుత్వానికి దిక్సూచిగా నిలుస్తున్నాయి. ఈ సూత్రాలు యువతకు ఎంతో ప్రోత్సాహాన్ని, మార్గదర్శనాన్ని అందిస్తున్నాయి, పార్టీని మరింత బలోపేతం చేస్తున్నాయని చమర్తి అన్నారు.

## విధ్వంసం నుంచి వికాసానికి

**చంద్రబాబు సారథ్యంలో ప్రగతి పథంలో రాష్ట్రం: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి**

కడప (చైతన్యరథం): జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం కొన్ని దశాబ్దాలు వెనక్కి వెళితే సీఎం చంద్రబాబు సారథ్యంలో నేడు ప్రాణవాయువులు పీల్చుకుని ప్రగతి పథంలో దూసుకెళుతోందని కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగసభలో ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత కడప ప్రజల కోరిక మేరకు మహానాడు ఇక్కడ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన తర్వాత 43 వ మహానాడు జరుపుకుంటున్నాం. మహానాడు కార్యక్రమంలో భాగంగా 5 లక్షల మందితో భారీ సభ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమం కుంటుపడింది. రాష్ట్రంలో నిరంతరం దోపిడీ జరిగింది. గత ప్రభుత్వంలో అన్ని శాఖల్లో డబ్బులు కొల్లగొట్టి లక్షల కోట్ల మేర ప్రజల డబ్బు దోచుకున్నారు. ఆర్థిక దోపిడీని అరికట్టేందుకు 2024 లో 164 సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. మరొకసారి



జగన్మోహన్ రెడ్డికి అధికారాన్ని అప్పగిస్తే ఏం జరుగుతుందో ప్రజలకు అర్థమయ్యే ఉంటుంది. జగన్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులన్నీ మూలన పడ్డాయి. అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయి రాష్ట్రంలో కరువు ఏర్పడింది. వైసీపీ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజల అభివృద్ధిని గాలికొదిలేశారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయ పనిముట్లు, వాహనాలు కనీసం ఒక్కరికి కూడా ఇవ్వలేదు. వెనుకబడిన వర్గాల కోసం టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలన్ని రద్దు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు కనీసం ఒక బుట్ట మట్టి కూడా వెయ్యలేదు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతమనే ఉద్దేశంతో దివంగత ఎన్టీఆర్ ఇక్కడ ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి రాయలసీమకు సాగునీరు అందించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని కొన్ని దశాబ్దాలు వెనుకబడేలా చేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. కడప స్టీల్ ప్లాంట్‌కు రెండుసార్లు శంకుస్థాపన చేసి కనీసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. తల్లిని, చెల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన జగన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం పూర్తిగా నాశనమవుతుంది. వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. పెన్షన్లు పెంచకుండా ప్రజలను మోసం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి నెలా 1 వ తారీఖునే పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. ప్రొద్దుటూరులో వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలి. డ్రైనేజ్ వ్యవస్థను పటిష్టం చేయాలి. కాశీనాయన ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి కోరారు.

# కడప చంద్రబాబు అడ్డా

- పులివెందులకు నీరిచ్చిన ఘనత చంద్రబాబుదే
- యువతకు ఉద్యోగాల కల్పనకు యువనేత లోకేష్ కృషి
- పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



కడప (చైతన్యరథం): కడప ప్రస్తుతం చంద్రబాబు అడ్డా అని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగసభలో బీటెక్ రవి మాట్లాడుతూ టీడీపీ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కడపలో మహానాడు నిర్వహించలేదన్నారు. నేడు కడపలో మహానాడు నిర్వహించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబుకి, నారా లోకేష్‌కి ధన్యవాదాలు. జగన్ ఇలాఖాలో మహానాడు జరుగుతోందని మీడియా ప్రతినిధులు రాస్తున్నారు. అయితే అది సరికాదు. 2024కి ముందుకు కడప జగన్ అడ్డా కావొచ్చు. 2024 ఎన్నికల్లో 10కి ఏడు స్థానాలు టీడీపీ గెలిచిన తర్వాత కూడా ఇంకా జగన్ ఇలాఖా ఎలా అవుతుంది? ఇప్పుడు ఇది చంద్రబాబు అడ్డా. వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా పేరు మార్చినందుకు ధన్యవాదాలు. ఇదే ప్రాంతం నుంచి టీడీపీయేతర పార్టీల నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులుగా పనిచేసినా రాయలసీమకు ఇరిగేషన్ ప్రాజెక్టులు తెచ్చిన పాపాన పోలేదు. అన్న నందమూరి తారక రామారావు తమిళనాడు ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ల డబ్బులతో తెలుగు గంగ పూర్తి చేశారు. సీమ ప్రజల కోసం గాలేరు నగరి, హంద్రీ నీవా తలపెట్టారు. 2014 నుంచి 19 వరకు గాలేరు నగరి టన్నెల్ పనులు, ఇతర పెండింగ్ పనులు మన చంద్రబాబు పూర్తి చేసి కుప్పం కన్నా ముందే చెప్పిన విధంగా పులివెందులకు నీరు ఇచ్చారు పులివెందులను నేడు హార్టీ కల్చర్ హబ్ చేశారు. ఇక్కడ పండించిన అరటి, చీని పంటలు ఢిల్లీ, ముంబాయి, ఇతర దేశాలకు సరఫరా అవుతున్నాయంటే అది చంద్రబాబు వల్లే. మా పులివెందులకు చెందిన ఇద్దరు ముఖ్యమంత్రులు పులివెందుల వాసులకు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేకపోయారు. గత ఏడాది నీటి సమస్యతో ఇబ్బంది పడ్డారంటే వాళ్ల పరిపాలన ఎలా చేశారో అర్థం చేసుకోవచ్చు. జల్ జీవన్, అమృత్ పథకాల ద్వారా నేడు మన చంద్రబాబు పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరు ఇచ్చారు. నీటి ప్రాజెక్టుల నిర్మాణాలను జగన్ రెడ్డి అడ్డుకున్నారు. కడపలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉన్నా... ఢిల్లీలో పెద్దల చుట్టూ కేసుల కోసం తిరిగాడే కానీ... కడపకు ఒక్క పరిశ్రమ కూడా తేలేదు. జూన్ 10న కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పారు. గత పాలకుడు కేసుల కోసం తప్పితే ప్రజల కోసం ఏ పనీ చేయలేదు. కూటమి ప్రభుత్వంలో కొపర్తిలో రూ.3,200 కోట్లతో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేశారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించేలా యువనేత నారా లోకేష్ పనిచేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు ఎప్పుడు బయట ఉంటారో.. ఎప్పుడు జైలుకి పోతారో తెలియదు. గతంలో వైఎస్ఆర్ హయాంలో అనేక మంది ఐఏఎస్‌లు జైలుకు వెళ్లారు. నేడు జగన్ రెడ్డి వల్ల ధనుజయ రెడ్డి, పీఎస్ఆర్ ఆంజనేయులు జైలుపాలయ్యారు. త్వరలో వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి, లిక్కర్ కేసులో జగన్ రెడ్డి లోపలికి పోతారు. వచ్చే మహానాడు కల్లా ఇది జరుగుతుంది. మినీ మహానాడులో పది తీర్మానాలు ప్రతిపాదించాం. వాటిని అమోదించాలని చంద్రబాబుని, లోకేష్‌ని బీటెక్ రవి అభ్యర్థించారు.

# చంద్రబాబు ముందుచూపుతోనే అభివృద్ధి

- టీడీపీకి వెన్నెముక కార్యకర్తలు
- ఆ కార్యకర్తల గుండెధైర్యం యువనేత లోకేష్
- ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి

కడప (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ముందుచూపుతోనే గతంలో ఉమ్మడి రాష్ట్రం, నేడు విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు తీస్తోందని కడప జిల్లా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి అన్నారు. కడప మహానాడులో మూడోరోజు గురువారం జరిగిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే చైతన్యరెడ్డి మాట్లాడుతూ కడపలో పసుపు సైనికుల హడావిడి చూస్తుంటే బెంగుళూరు ప్యాలెస్‌లో టీవీలు బద్దలవుతాయని చమత్కరించారు. తెలుగుదేశం పార్టీకి వెన్నెముక కార్యకర్తలు. ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెన్ను వంచని పార్టీ తెలుగుదేశం పార్టీ. దానికి కారణం కార్యకర్తలే. గొంతుమీద కత్తిపెట్టి ప్రాణం తీస్తాం అని బెదిరించినా జై తెలుగు దేశం అని పలికిన చంద్రయ్య ఎంత గొప్ప కార్యకర్తో. ఆయనను చూసి మనం గర్వపడాలి. వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలని మానసికంగా, క్రూరత్వంగా అవమాన పరిచి, వేధించే సమయంలో రాష్ట్రంలో ఒక గుండె ధైర్యం అడుగు పెట్టింది. దాని పేరే యువనేత లోకేష్ యువగళం. రెండు సంవత్సరాల క్రితం యువగళం పాదయాత్ర కడప జిల్లాలో అడుగు పెట్టింది. యువగళం మొదలుపెట్టిన తర్వాత టీడీపీ కార్యకర్తలను అడ్డుకున్నారు. తెలుగుదేశం పార్టీ పోస్టర్లను చించేశారు, అర్ధరాత్రి జీవోలు తీసుకొచ్చారు. తప్పుడు కేసులు పెట్టారు. యువగళంలో లోకేష్ మైకులో మాట్లాడకుండా మైకు లాక్కున్నారు. చివరికి ప్రజలు జగన్ రెడ్డికి అసెంబ్లీలో మైక్ లేకుండా చేశారు. ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేయకుండా ముందుకుసాగి కార్యకర్తలకు, ప్రజలకు ధైర్యం చెప్పారు నారా లోకేష్. నాలుగు దశాబ్దాలుగా పార్టీ క్రమశిక్షణతో నడుచుకుంటుందంటే దాని వెనకాల చంద్రబాబు అనే ఒక మాస్టర్ మైండ్ ఉంది. 25 సంవత్సరాల క్రితం సాఫ్ట్‌వేర్ అనే ఒక కులం పుట్టింది. దానిలో ఏ కులం వారైనా నేను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని చెప్పుకునే వారు. దానికి కారణం చంద్రబాబు ముందుచూపే. రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన చంద్రబాబును గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా ప్రజల క్షేమం కోసం చంద్రబాబు కృషి చేశారు. కొప్పర్తికి పారిశ్రామిక వాడకు నీళ్లు, జీఎన్ఎస్ఎస్ కాలువ పూర్తి చేసి కడపకు మంచినీళ్లు ఇవ్వాలని అడుగుతున్నాం. కొప్పర్తిలో మెగా ఇండస్ట్రీ తీసుకొచ్చి కడప రూపురేకలు మార్చలని కోరుకుంటున్నామని ఎమ్మెల్యే చైతన్యరెడ్డి అన్నారు.



# కొవెంట్రీ నగరంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





యూకేలోని కొవెంట్రీ నగరంలో భారతదేశపు మహా నాయకుడు, భారతీయ రాజకీయ, సినీ రంగాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని తెలుగు సమా జం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా హాజరైన యువత ఎన్టీఆర్ గొప్పతనాన్ని స్మరించు కుంటూ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అవినాష్ తలశిల నాయకత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్‌కు ఘనమైన నివాళి అర్పించి, ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు వారందరి ఐక్యతకు చిహ్నంగా నిలిచిన ఈ వేడుకలు ప్రతి ఒక్కరిలో ఎన్టీఆర్‌పై గౌరవాన్ని మరింత పెంచాయి. అఖిల్ అత్రేపు, రవితేజ సబ్బినేని, కార్తీక్ గంగవరపు, దాసరి జయ ప్రకాష్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వీరు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జీవిత విశేషాలు, ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరచిపోలేనివని పేర్కొన్నారు.

# ఏషియన్ అథ్లెటిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారిణులకు రెండు స్వర్ణాలు

- శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు

విజయవాడ (చైతన్యరథం): దక్షిణ కొరియాలో జరుగుతున్న 26వ ఏషియన్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన ఏపీ క్రీడాకారిణులకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలియజేశారు. ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల హర్డిల్స్ మహిళా విభాగంలో విశాఖకు చెందిన క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ స్వర్ణం సాధించారు. అలాగే మహిళా విభాగంలో 4ఐ400 రిలేలో అల్లూరి జిల్లాకు చెందిన క్రీడాకారిణి కుంజా రజిత మరో స్వర్ణం సాధించడం పట్ల శాప్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు ఏపీ క్రీడాకారిణులు గోల్డ్ మెడల్స్ సాధించడం తెలుగువారంతా గర్వించదగ్గ విషయమని, రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించారని ప్రశంసించారు. క్రీడల పట్ల వారికున్న ఆసక్తి, శిక్షణ, కఠోరశ్రమకు నిదర్శనం వీరి విజయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలవాలని సూచిస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో
# జ్యోతి యర్రాజీకి స్వర్ణం

- క్రీడాశాఖ మంత్రి మండిపల్లి అభినందనలు




అమరావతి (చైతన్యరథం): దక్షిణకొరియాలోని గుమిలో జరుగుతున్న ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన తెలుగు క్రీడాకారిణి జ్యోతి యర్రాజీకి రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 100 మీటర్ల హర్డిల్స్ పోటీలో జ్యోతి యర్రాజీ 12.96సెకన్లలో లక్ష్యం ఛేదించి గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణం ఉందన్నారు. జ్యోతి విజయం తెలుగు క్రీడాకారులకు గర్వకారణం, యువతకి స్ఫూర్తి అన్నారు. మన పరుగుల రాణి జ్యోతి యర్రాజీ మరెన్నో విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. తెలుగు తేజం జ్యోతి నిరంతర శ్రమకు ఫలితమే ఈ గోల్డ్ మెడల్ అని మంత్రి కొనియాడారు. కాగా ఈ ఈవెంట్‌లో జ్యోతి స్వర్ణం సాధించటం ఇది వరుసగా రెండోసారి. ఇంతకు ముందు 2023లో బ్యాంగ్‌కాక్‌లో జరిగిన ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి స్వర్ణ పతకం గెలుచుకుంది.

# ఘనంగా ముగిసిన మహానాడు

తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మూడో రోజు గురువారం జిల్లాకు చెందిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.







మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం, ప్రమాణ స్వీకారం చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఒంగోలు పార్లమెంట్, యర్రగొండపాలెం నియోజకవర్గం, తెలుగు యువత అధికార ప్రతినిధి నందిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి















# ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలి

అమలాపురం, (చైతన్యరథం): ప్రతీ సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందని భరోసా అధికారులు కల్పించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బీఎల్ఎన్ రాజకుమారి, సమగ్రశిక్ష కోఆర్డినేటర్ జి.మమ్మి, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, డీఎల్డీవో రాజేశ్వరరావు, ఎస్‌డీసీ పి.కృష్ణమూర్తి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి 211 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంతోపాటు సంక్షేమం, అభివృద్ధిపరంగా వచ్చే ప్రతీ అర్జీని నాణ్యతగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్య సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలిమెట్టు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పీజీఆర్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న అధికారులతో మాస్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. 29న రైతులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఆహార భద్రత చట్ట ప్రకారం ప్రస్తుత సీజన్‌లో మామిడిపండ్లను



హానికరమైన రసాయనాలతో మగ్గపెట్టకుండా సహజంగా పండే వాటిని ప్రోత్సహించాలన్నారు. మగ్గపెట్టిన పండ్లు మార్కెట్‌లో విక్రయిస్తున్నట్టయితే ఫుడ్ సెక్యూరిటీ కంట్రోల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించి విక్రయదారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులకు రిజిస్ట్రేషన్ ఐడీ నంబరు ఇవ్వడం జరుగుతుందని, కాల్‌సెంటర్ 1100 ద్వారా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అర్జీ పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వికాసా జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్ పాల్గొన్నారు.

# సినిమా థియేటర్లలో తనిఖీలు

**తినుబండారాల నాణ్యత, ధరలపై అధికారుల ఆరా, థియేటర్లలో పారిశుధ్య నిర్వహణ పరిశీలన**

కాకినాడ, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలోని సినిమా థియేటర్లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాకినాడతోపాటు కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోను సినిమా థియేటర్ల నిర్వహణ, వాటిలో సౌకర్యాలపై ఆయా జిల్లాల అధికారులు మంగళవారం రాత్రి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్ని మండలాల తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అగ్నిమాపక, ఫుడ్ సేఫ్టీ, పోలీసులు, తూనికలు కొలతలశాఖ అధికారులతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించింది. జిల్లాలో సినిమా థియేటర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, థియేటర్లలో ఆహార నాణ్యత, ధరల నియంత్రణ, టికెట్ ధరలు, తినుబండారాల విక్రయం, థియేటర్ ఫిట్‌నెస్, ఫైర్, ఫుడ్ సేఫ్టీ, శానిటేషన్ తదితర అంశాలను పరిశీలించారు. వివరాలను నమోదు చేసుకున్నారు. కాకినాడలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర కాకినాడలోని సీఅండ్‌సీ(చాణుక్య, చంద్రగుప్త) థియేటర్‌ను, కాకినాడ రూరల్, తాళ్లరేవు తహశీల్దార్లు కుమా రి, పితాని త్రినాథరావులు దేవీ మల్టీప్లెక్స్ థియేటర్లను తనిఖీ చేశారు. పెదపూడి తహశీల్దార్ పీవీ సీతాపతిరావు, కాకినాడ నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి పృథ్వీచరణ్, తదితరుల బృం దం ఆనంద్, గీత్, సంగీత్ థియేటర్లను తనిఖీ చేసింది. నిబంధనల ప్రకారం థియేటర్లను నిర్వహిస్తున్నారా? అన్ని లైసెన్సులు ఉన్నాయా? లేవా? వాష్ రూమ్స్ నిర్వహణ, తినుబండారాల అమ్మకాలు, హాలులో సిట్టింగ్ సౌకర్యవంతంగా ఉందా? ఇలా అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. పలు థియేటర్లలో లోపాలను గుర్తించారు. కాకినాడలోని ఆనంద్, అంజనీ, గీత్, సంగీత్, తిరుమల థియేటర్లను తనిఖీ బృందాలు పరిశీలించాయి. జిల్లాలోని తునిలో శ్రీరామ్, పిఠాపురంలో వెంకటేశ్వర, శ్రీసత్య, ఏలేశ్వరం జయశ్రీ, పెద్దాపురం వీరభద్ర థియేటర్లలోను అధికారుల బృందం తనిఖీలు చేసింది. ఈ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు తెలిపారు.






# కోలాహలంగా మహానాడుకు
















చైతన్యరథం

# పట్టుదలతో కృషి చేశారు.. ఫలితం సాధించారు

## కడపలో జగన్ గుండెల్లో గుబులు రేపారు

కడప, (చైతన్యరథం): మహానాడు చివరి రోజు కడపలో భారీ బహిరంగ సభ 5 లక్షల మందితో జరిపి వైఎస్ జగన్ సొంత జిల్లాలో టీడీపీ సైన్యం సత్తా చాటాలని పట్టుదలతో టీడీపీ నేతలు చేసిన కృషి ఫలించింది. గురువారం మహానాడు వేదికవద్దే ఈ సభ జరిగింది. కడప సహా రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి జన సమీకరణ చేశారు. ఒక్క ఉమ్మడి కడప జిల్లా నుంచే 2.10 లక్షల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకుని పని చేశారు. కడప, కమలాపురం, రాయచోటి నియోజకవర్గాల నుంచి 40 వేల చొప్పున.. మైదుకూరు 30 వేలు, రాజంపేట, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రైల్వేకోడూరు నుంచి 20 వేల మంది చొప్పున తరలించాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు మొత్తం 5వేల వాహనాలను ఇందుకు వినియోగించారు.











కడప లో జరుగుతున్న మహానాడు - 2025 , మూడవ రోజు వేడుకలలో పాల్గొన్న గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు.

# ఇసుక అక్రమాలపై ప్రభుత్వ నిఘా

కాకినాడ, (చైతన్యరథం):రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కొన్ని ఇసుక రీచ్‌లపై వైసీపీ నేతల పెత్తనం కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రభుత్వ దృష్టి సారించింది. అక్రమార్కులకు అధికారుల సాయం చేస్తున్నారని ఆరోపణలపై తీవ్రంగానే స్పందించి చర్యలకు పూనకునేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇసుక రీచ్‌లపై పెత్తనం చేస్తూన్న వారి భరతం పట్టడానికి కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రభుత్వం మారినా ఆధిపత్యం చలాయిస్తున్నవారికి తగిన గుణపాఠం చెప్పడానికి ఉన్నత స్థాయిలో చర్చలు జరుపుతోంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇసుక, గ్రావెల్ తవ్వకాల్లో హవా కొనసాగించిన కాకినాడ సిటీ వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరుడు ఇప్పుడు తనకు ఎదురులేదన్నట్టు వ్యవహరి స్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో స్టాక్‌యార్డులకు ఇసుక సరఫరా చేసేందుకు కేటాయించిన రెం డు ర్యాంపుల్లో పాగావేసి అడ్డగోలుగా వ్యవహ రిస్తున్నాడు.స్టాకుయార్డు నిర్వాహకులకు ఇసుక ఇవ్వాల్సి ఉండగా నిరాకరిస్తున్నారు. ఆ ఇసుకను విశాఖతో పాటు ఇతర ప్రాంతాలకు అడ్డగో లుగా విక్రయించేసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి అధికారికంగా యార్డులను దక్కించుకు న్న నిర్వాహకులు జనానికి ఇసుక సరఫరా చేయలేక తలపట్టుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక విధానంలో మార్పు తీసుకువచ్చింది. ఇసుక ఉచితంగా తవ్వుకునేలా ఆదేశాలిచ్చింది. వర్షాకాలంలో ఇసుకకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గాల్లో స్టాకుయార్డులను ఏర్పాటు చేసింది. వర్షాలు రావడానికి ముందే రీచ్‌ల నుంచి ఇసుక తెచ్చి వీటిలో నిల్వ చేసుకునేలా ఆదేశాలు జారీచేసింది.అందులో భాగంగా కాకి నాడ జిల్లాలో పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తి పాడు, పిఠాపురంలోని చిత్రాడ,కరపలోని ఉప్ప లంకలో స్టాకుయార్డులకు దరఖాస్తులను ఆహ్వా నించి కంపెనీలను ఎంపిక చేసింది. వీటిని దక్కించుకున్న స్టాకుయార్డు నిర్వాహకులకు కో నసీమ జిల్లా రావులపాలెం మండలం పొడగ ట్లపల్లి,తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మం డలం కాటవరం ఇసుక ర్యాంపులను ప్రభు త్వం కేటాయించింది.ర్యాంపుల్లో ఇసుక తవ్వి స్టాకుయార్డు నిర్వాహకులకు విక్రయించేందుకు వీలుగా గనుల శాఖ కొన్ని నెలల కిందట కం పెనీలను ఆహ్వానించింది.పొడగట్లపల్లి ర్యాంపు తేజ ఇన్‌ఫ్రాటెక్, కాటవరం ర్యాంపు మిథులా కన్‌స్ట్రక్షన్ దక్కించుకున్నాయి.రెండు కంపెనీలు ఆయా ర్యాంపుల నుంచి కాకినాడ జిల్లా స్టాకు యార్డులకు ఇసుకను తవ్వి విక్రయించాలి. కానీ ఇక్కడే కథ మలుపు తిరిగింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నేతలు ఇసుకను అడ్డగోలుగా దోచేసి వందల కోట్లకు పడగలెత్తారు. జనానికి ఇసుక దొరకకుండా చేసి అధిక ధరకు విక్రయించేసుకున్నారు.ఇప్పుడూ అదే చేస్తున్నారు. రెండు ర్యాంపులను దక్కిం చుకున్న కంపెనీలతో తెర వెనుక ద్వారంపూడి అనుచరుడైన ఓ హోటల్‌ను ఇంటిపేరుగా మా ర్చుకుని హవా చెలాయిస్తున్న నేత ఒప్పందం కుదుర్చుకున్నాడు. రెండు ర్యాంపుల్లో పాగావేసి ఇప్పుడు అడ్డగోలుగా ఇసుక తవ్వేస్తున్నారు. ర్యాంపుల్లో ఇసుక కాకినాడ జిల్లా స్టాకుయా ర్డులకే ఇవ్వాల్సి ఉండగా బిల్లులు లేకుండా బయటకు అధిక ధరకు విక్ర యించేసుకుంటు న్నారు. తీరా తమ స్టాకు యార్డుకు ర్యాంపు నుంచి ఇసుక ఇవ్వాలని వెళుతున్న నిర్వాహకు లను బెదిరిస్తున్నాడు. ఇసుక కోసం వెళ్లిన లారీ లను సైతం వెనక్కు తిప్పి పంపిచేస్తున్నారు. అయినా రీచ్‌లు అధికారికంగా దక్కించుకున్న కంపెనీలు విషయం తెలిసి సదరు నేతకు సహ కరిస్తున్నాయి. ద్వారంపూడి అనుచరుడు కాకి నాడసిటీలో భూదాన్ భూమిలో కేటాయించిన స్టాకుయార్డును గుప్పిట్లో ఉంచుకుని తన ఆధీనంలో ఉన్న రెండు ర్యాంపుల నుంచి భారీగా ఇసుక తరలించేస్తున్నారు.

## ఇసుకరీచ్‌ల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ

హొళగుంద, (చైతన్యరథం): కర్నూలు జిల్లా హొళగుంద మండలంలోని ముద్దటామాగి గ్రామంలో ఇసుకు రీచ్ ఏర్పాటుకు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. వేదవతి నదిలో సర్వే నెం. 127లో 7,814 హెక్టార్ల విస్తీర్ణంలో 78,140 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామం మీదుగా ఇసుక వాహనాలు వెళ్లేందుకు వీలులేదని, మార్లమాడికి మీదుగా వెళితే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. గ్రామానికి వచ్చిన సబ్ కలెక్టర్‌కు నెల రోజులుగా తాగునీరు లేదని, పారిశు ధ్య పనులు చేపట్టలేదని, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఫిర్యాదు చేశారు. అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు.



# మంత్రి నారాయణ పిలుపుతో కదంతొక్కిన పసుపు దళం

నెల్లూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలో పసుపుదళం కదం తొక్కింది. తమ అభిమాన నేత రాష్ట్ర పురపాలకశాఖామంత్రి పొంగూరు నారాయణ పిలుపుతో చేయి చేయి కలిపి మహానాడు బాట పట్టింది .అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న మహానాడుకు నియోజకవర్గం నుంచి ఆరువేల మందికి పైగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, నేతలు వస్తారని అంచనా వేసిన మంత్రి అనుచరగణం అందుకుతగ్గ ఏర్పాట్లు చేసి అందరి ప్రశంసలు అందుకున్నది. కడపజిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర పసుపు పండగ మహోత్సవ ముగింపు సభకు నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మంత్రి నారాయణ సైన్యం తరలి వెళ్ళింది. నియోజకవర్గంలోని 28 డివిజన్లనుంచి 112 ప్రయివేట్ బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు డివిజన్ ఇంఛార్జులతో పాటు రాష్ట్రమహానాడుకు కదలివెళ్లారు. తెలుగుతమ్ముళ్ల ఉత్సహాన్ని ముందే అంచనా వేసిన మంత్రి నారాయణ ఆరు వేల మందికి సరిపడా ఆహారం, ముప్పై వేల మంచినీటి బాటిళ్లు ఏర్పాటు చేసారు .మంత్రి నారాయణ ఆదేశాలతో టీడీపీ నేత వెమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సిటీ లోని

## మహానాడుకు తరలిన నెల్లూరు టీడీపీ టీడీపీ శ్రేణులు

వెంకటేశ్వరపురం, పాలిటెక్నిక్ కాలేజ్, మైపాడు గేట్ ,రైల్వే ఫీడర్స్ రోడ్, నాలుగుకాళ్ల మండపం, పాత మున్సిపల్ కార్యాలయం , వీఆర్సీ సెంటర్‌లతో పాటు, ఎస్వీజీఎస్ కాలేజ్ మైదానంలో బస్ పాయింట్స్ ఏర్పాటు చేసి ఒక్కో బస్సుకు 50 ఆహారపొట్లాలను చేరవేశారు. అక్కడనుంచి డివిజన్ సెంటర్‌లకు చేరిన బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు ఉత్సహంగా కడప బయలుదేరారు .విక్టరీ సింబల్ చూపిస్తూ జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు .దాంతో నగర వీధుల్లో పసుపు సందడి నెలకొంది. పార్టీ క్యాడర్ లొ నూతనోత్సహం వెల్లివిరిసింది. టీడీపీ నేతల్లో ఫుల్ జోష్ కనిపించింది. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి నారా చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రామరాజ్యం నడుస్తోందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఏడాదికాలంగా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతజీవనం గడుపుతున్నారన్నారు. మహానాడుకు రమ్మని మంత్రి నారాయణ ఇచ్చిన పిలుపుకు వేలాదిగా కార్యకర్తలు తరలి రావటం ఆనందంగా ఉందని ఉత్సాహంగా బయలుదేరామని చెప్పారు.





# గర్జించిన మహానాడు

## నెల్లూరు జిల్లా ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్

ఉదయగిరి, (చైతన్యరథం): కడప గడపలో మహానాడు గర్జించిందని, తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన పసుపు సైన్యంతో కడప నగరం దిగ్బంధం అయిందని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం జరిగిన మహానాడు బహిరంగ సభకు ఉదయగిరి నియోజకవర్గం నుండి దాదాపు 20వేల మంది తరలి వచ్చారన్నారు. ఎంతో ఉత్సాహంగా బహిరంగ సభ చేరుకున్న టిడిపి శ్రేణులు చాలా జాగ్రత్తగా సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఒక్క పిలుపుతో తరలివచ్చిన మీ మీదే నా ప్రాణం అంతా అంటూ నా మీద ఉన్న అభిమానంతో ఒక్క గంట ఆలస్యమైన పర్వాలేదు, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఇల్లు చేరుకునేందుకు సహకరించుకోవాలని తెలిపారు. మహానాడు ను విజయవంతం చేసినందుకు ఉదయగిరి నియోజకవర్గం టిడిపి శ్రేణులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

### మహానాడకు ఉదయగిరి టీడీపీ సైన్యం

### సకల సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యే

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప గడపలో చేపట్టిన మహానాడులో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా నిలిచారు. జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ నేతలు నాయకులు కార్యకర్తలు అభిమానులకు మహానాడు ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పిలుపుతో, ఉదయగిరి కొండంత అభిమానాన్ని చాటుతూ, పసుపు సైన్యం సుమారు 200 బస్సులు, ప్రతి మండలం నుండి 200 కార్లలో సుమారు 20వేల మంది మహానాడు భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు, ముఖ్య నేతల ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు, తెలుగుదేశం జిందాబాద్ అంటూ ఉదయగిరి హోరెత్తింది. ముందస్తు ప్రణాళికతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కార్యకర్తలకి అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహానాడు వద్ద భోజనం వసతి ఉన్నప్పటికీ, పీపీ కుంట బద్వేల్‌కి మధ్యలో హైవేకి పక్కన ఒక ప్రదేశంలో ప్రతి ఒక్కరికి ఆహార ప్యాకెట్లు మంచినీరు, మజ్జిగ, అందజేశారు. మహానాడుకు వెళ్లే క్రమంలోనే కాకుండా తిరిగి వచ్చేటప్పుడు కూడా అందరికీ ఆహారం, మంచినీరు, మజ్జిగ, అందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లును చేసి శభాష్ సురేష్ అనిపిస్తున్నారు. అంతేకాకుండా సురేష్ పిలుపుతో కదిలిన పసుపుదళం మహానాడు జరిగే ప్రాంగణంలో భారీ ఎత్తున కటౌట్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, జాతీయస్థాయిలో ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిలబెట్టారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ఇంత పెద్ద ఎత్తున మహానాడు పండుగ ఉదయగిరి నియోజకవర్గంలో జరగలేదని, ఒక్క పిలుపుతో కదలిన పసుపు సైన్యాన్ని చూసి సీనియర్ సిటిజెన్లు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. తన ఒక్క పిలుపుతో భారీ ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నాయకులకు, టీడీపీ నేతలకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలియుగ వైకుంఠం నుంచి దేవుని కడపకు

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి నుంచి కడప "మహానాడు"బహిరంగ సభకు తరలి వెళుతున్న పార్టీ శ్రేణుల ప్రయాణాన్ని జండా ఊపి ప్రారంభించిన అనంతరం మీడియాతో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అమరావతి పునర్నిర్మాణం చేపట్టి అంతర్జాతీయ నగరాన్ని నిర్మించడానికి పూనుకోవడం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రభుత్వం పూనుకోవడం సంతోషించ తగ్గవిషయాలన్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోని 7 శాసన సభ నియోజక వర్గాల్లో నుండి ప్రజలు పార్టీ నాయకులు బారీ

## మహానాడుకు తరలిన తిరుపతి టీడీపీ శ్రేణులు

ఎత్తున కడప మహానాడు బహిరంగ సభకు హాజరయ్యారన్నారు. టీడీపీ నేత మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు బారీగా తరలివచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, స్టేట్ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఊక విజయ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, శ్రీధర్, శ్రీనివాసులు, రుపేష్, శంకర, గంజి సుధాకర్ రెడ్డి, నాగప్రతాప్, రవితేజ నాయుడు, జగ్గా, సుబ్బు యాదవ్, మణి రామారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాలేపాటి ఆధ్వర్యంలో...

దగదర్తి, (చైతన్యరథం): దగదర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో మహానాడు కార్యక్రమానికి మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో పార్టీ ప్రముఖులతో కలసి పసుపు పండుగకు ఆనందోత్సవాల మధ్య చేసుకున్నారు







కడప మహానాడులో కుప్పం నృత్య మండలితో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు , నెల్లూరు సిటీ నాయకులు డాక్టర్ గణేష్ కుమార్, కలవకుంట భాస్కర్, కె.గౌరీ శంకర్, మదనం భేటీ ముని కుమార్

# చంద్రబాబు బ్రాండ్‌తోనే రాష్ట్రాభివృద్ధి

### నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ బలం రుజువయ్యింది : మహానాడులో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జగన్ రెడ్డి తన ఇలాకాగా చెప్పుకునే కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చివరి రోజు జరిగిన బహిరంగ సభకు ఆయన అనంతపురం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో వాహనాల ర్యాలీతో, వేలాదిమంది కార్యకర్తలతో తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడప జిల్లాలో మహానాడు జరగలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో తొలిసారి జరిగిందన్నారు. మహానాడు కడపలో నిర్వహించాలన్న రోజు నుంచి మొత్తం నారా లోకేష్ ముందుండి నడిపించారన్నారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది మొత్తం రాష్ట్రమే కాకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు కళ్ళప్పగించి చూశాయన్నారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో 7సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని, ఈసారి 10కి 10గెలవడమే కాకుండా రాయలసీమలో 54స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాల గురించి కూడా కడప వేదికగా చెప్పారన్నారు. ముఖ్యంగా రాయలసీమలో ప్రాజెక్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర వాటికి గురించి ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేశారన్నారు. ఇటు నారా లోకేష్ ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ప్రకటించిన ఆరు శాసనాల గురించి ఇప్పటికే రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహానాడును ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.







# మహానాడుకు భారీగా తరలిన మఠం టీడీపీ శ్రేణులు

### మైదుకూరు ఎమ్మెల్యే పిలుపునకు స్పందన

బ్రహ్మంగారి మఠం, (చైతన్యరథ): మహానాడులో భాగంగా కడపలో మూడో రోజు జరుగుతున్న భారీ బహిరంగ సభకు బ్రహ్మంగారి మఠం మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఇచ్చిన పిలుపునందుకొని బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు



చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ముడుమాల పోల్ రెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరెడ్డి సాంబశివారెడ్డి, పూజా శివ యాదవ్ సుధాకర్ యాదవ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామము నుండి తెదేపా నేతలు బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఉదయం 8 గంటలకే మండలంలోని అన్ని గ్రామాలకు తెదేపా నేతలు బస్సులను పంపగా బస్సులలో బయలుదేరి తరలి వెళ్లారు వారితోపాటు పచ్చ జెండాలు బ్యానర్లు పెద్ద ఎత్తున ప్రదర్శనగా తరలి వెళ్లారు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరికి వారు వేలాదిమంది కార్యకర్తలను తరలించడంలో సఫలీకృతులయ్యారు. మండలంలో కందిమల్లాయపల్లె, కొత్తూరు నరసన్న పల్లె సోమిరెడ్డి పల్లె, గంగిరెడ్డిపల్లి మల్లేపలి,, చెంచయ్య గారి పల్లె ముడమల పంచాయతీ పలువురాలపల్లె పంచాయతీ ఇలా మండలంలోని 11 పంచాయతీలలోని అఅన్ని గ్రామాల నుంచి తెదేపా అభిమానులు కార్యకర్తలు,ప్రజలు, నందమూరి అభిమానులు కడపకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

# వల్లూరులో మహానాడు భోజన వసతి

### స్వయంగా వడ్డించిన వెంకట శివుడు

వల్లూరు, (చైతన్యరథం): మూడవరోజు మహానాడు సందర్భంగా రోడ్ నెంబర్ 5 కమలాపురం మండలం వల్లూరు వద్ద భోజన వసతి ఏర్పాటు జరిగింది. దీనికి సంబంధించి పరిశీలకులుగా నియమించిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఎమ్మెల్సీ రాజశేఖర్, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద మహానాడుకు తరలివచ్చిన తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు దగ్గరుండి భోజనాలు వడ్డించారు.





**మహానాడు సభకు బయల్దేరిన బ్రహ్మంగారి మఠం మండల ఉపాధ్యక్షులు శీలం.నరసింహ గౌడ్, బింగి సురేంద్ర, గగ్గెర వెంకటసుబ్బయ్య, తిప్పన మాధవ నాయుడు, ఆవుల దస్తగిరి నాయుడు,చంద్ర శేఖర్ ,పత్తి సురేష్,వింజమూరు మల్లేష్ తదితరులు**

# వీఆర్ ఉన్నత పాఠశాలకు మహర్దశ

నెల్లూరు, (చైతన్యరథం): భవిష్యత్ తరాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారి ఆలోచనలకు అనుగుణంగా వి ఆర్ హై స్కూల్ ను ఇంటర్నేషనల్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలియజేశారు. నెల్లూరు వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న ఆధునీకరణ అభివృద్ధి పనులను ఆమె క్షేత్రస్థాయిలో ఎన్సీసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. హై స్కూల్‌లోని ప్రతి తరగతి గదికి వెళ్లి జరుగుతున్న అభివృద్ధి పనులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేసిన 86 ఇంచెస్ డిజిటల్ స్క్రీన్ లను స్వయంగా పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ల్యాబ్స్ ను తనిఖీ చేశారు. అధునాతన హంగులతో తీర్చిదిద్దుతున్న క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ విఆర్ హైస్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను

**తనకు విద్యాబుద్ధులందించిన ఉన్నత పాఠశాలను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసి రుణం తీర్చుకోవాలన్న రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ నారాయణ సంకల్పానికి ఆయన కుమార్తె షరణి కార్యరూపాన్నిస్తున్నారు.**

క్షేత్రస్థాయిలో ప్రతిరోజు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. గత కొన్ని రోజులుగా విఆర్ హైస్కూల్లో అభివృద్ధి పనులు శరవేగంగా నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్నాయని తెలిపారు. మా నాన్నగారు ఈ స్కూల్లో చదివారని అయితే అప్పట్లో సరైన వసతులు లేవన్నారు. తన తండ్రి నారాయణ ఈ స్థాయికి రావడానికి వీఆర్ స్కూల్లో చదువుకోవడమే పునాది అని షరణి చెప్పారు. ప్రస్తుతం నేను ఈ స్థాయిలో ఉన్న కాబట్టి తాను చదువుకున్న స్కూల్ కి ఏదో ఒకటి చేయాలని మంత్రి నారాయణ గారు మహా సంకల్పానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆ విధంగా అధునాతన హంగులతో విఆర్ హై స్కూల్ ను తీర్చిదిద్దాలన్న బాధ్యతను తనపై ఉంచారన్నారు. గడిచిన నెల రోజులుగా ఎంతో పట్టుదలతో మంత్రి నారాయణ ఆశయాలకు అనుగుణంగా ఎన్సీసీ వారు ఇక్కడ అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన అర్థవంతమైన విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో విఆర్ హై స్కూల్లో ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 86 ఇంచెస్ స్క్రీన్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదులు విద్యార్థులను ఎంతగానో ఆకర్షించడంతోపాటు చదువు పట్ల ఆసక్తి చూపేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వీఆర్ హై స్కూల్లో నూతన టెక్నాలజీకి అనుగుణంగా అన్ని రకాల సబ్జెక్టులకు సంబంధించి ల్యాబ్స్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. మా నాన్నగారి ఆలోచనకు అనుగుణంగా వీఆర్ హై స్కూల్లోని అన్ని తరగతుల గదులలో డిజిటల్ స్క్రీన్స్ ద్వారా విద్యా బోధన చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో క్రీడా ప్రాంగణాన్ని రూపొందిస్తున్నట్లు పొంగూరు షరణి తెలిపారు. ఏదేమైనా పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ స్థాయిలో వీఆర్ హైస్కూల్ ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. స్టీమ్ విధానం ద్వారా విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అర్థమంతమైన విద్య బోధన చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా హైడ్రో ఫోనిక్స్ టెక్నాలజీని వీఆర్ హైస్కూల్లో ప్రత్యేకంగా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల ఎంపిక సైతం శరవేగంగా జరుగుతుందన్నారు. ఒకప్పుడు వి ఆర్ హై స్కూల్ ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉండబోతుందో చేసి చూపించబోతున్నామని పొంగూరు షరణి తెలిపారు.





# ఉగ్రనాగులకు సరైన సమాధానం ఆపరేషన్ సిందూర్

## - సిక్కిం రాష్ట్ర అవతరణ వేడుకల్లో ప్రధాని మోదీ



గ్యాంగ్‌టక్: సరిహద్దుల ఆవల నుంచి భారత్‌లోకి ఉగ్రవాదం వ్యాప్తి చేసేవారికి సరైన సమాధానం ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సిక్కిం రాష్ట్ర హోదా పొంది 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గురువారం ప్రధాని వర్చువల్ పాల్గొని ప్రసంగించారు. హిమాలయ రాష్ట్రమైన సిక్కిం దేశానికి గర్వకారణమన్నారు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తారన్నారు. సిక్కిం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని రకాలుగా సాయం చేస్తామని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైందని పేర్కొన్నారు. పర్యాటక రంగ ప్రభావం ఎంత గొప్పదో సిక్కిం ప్రజలకు తెలుసు. పర్యాటకం అంటే విభిన్నత్వానికి ప్రతీక. ఇక, పహల్గాం ఘటన భారత్‌పై జరిగిన ఉగ్రదాడి మాత్రమే కాదు. మానవత్వం, సోదరభావంపై జరిగిన దాడి. ఎన్నో భారతీయ కుటుంబాల సంతోషాన్ని టెర్రరిస్టులు హరించారు. భారత్‌లో చీలిక తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే, భారత ఐకమత్యం ఎంత గొప్పదో ప్రపంచం చూసింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశమంతా ఒక్కటై ఉగ్రవాదులకు దీటుగా బదులిచ్చింది. ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమవడంతో పాక్ ఆక్రోశంతో మన సైన్యం, పౌరులపై దాడులకు తెగబడింది. దీంతో పాక్ బండా

రం బయటపడింది. పాక్ వైమానిక స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయడం ద్వారా భారత స్పందన ఎంత తీవ్రంగా ఉంటుందో వాళ్లకు చూపించామని ప్రధాని మోదీ అన్నారు.

నేను గ్యాంగ్‌టక్‌లో జరుగుతున్న కార్యక్రమంలో నేరుగా పాల్గొందామని ఆశించాను. కానీ, వాతావరణం అందుకు సహకరించలేదు. సాహస క్రీడలకు హబ్‌గా మారే అవకాశాలు సిక్కింకు పుష్కలంగా ఉన్నాయి. మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇదే బాటలో నడవాలని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా ప్రధాని.. రాష్ట్రంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. నమ్చీ జిల్లాలో రూ.750 కోట్లతో నిర్మించనున్న 500 పడకల జిల్లా ఆసుపత్రి, సాంగాచోలింగ్‌లోని ప్యాసెంజర్ రోప్‌వే, గ్యాంగ్‌టక్ జిల్లాలోని అటల్ అమృత్ ఉద్యానవనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. సిక్కింలో ఆర్గానిక్ ఎగుమతులు పెరగడం చాలా పెద్ద విజయమని ప్రధాని అభివర్ణించారు. రాష్ట్రంలో కనెక్టివిటీని పెంచడంపై కేంద్రం దృష్టిపెట్టిందన్నారు. సేవక్–రంగ్‌పో పాజెక్టు.. ఈ రాష్ట్రాన్ని దేశంలో మిగిలిన రైల్వే నెట్‌వర్క్‌కు అనుసంధానిస్తుందని చెప్పారు. సుసంపన్న జీవవైవిధ్యంతో పర్యావరణ పరిరక్షణలో సిక్కిం ఓ ఉదాహరణగా నిలిచిందని అభినందించారు. ఈశాన్య రాష్ట్రాలే కేంద్రంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల ఈశాన్య రాష్ట్రాల ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఢిల్లీలో జరిగిందన్న విషయాన్నీ మోదీ పేర్కొన్నారు. ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. దీంతో, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని తెలిపారు.

వాస్తవానికి ప్రధాని మోదీ సిక్కిం అవతరణ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రాన్ని సందర్శించాల్సి ఉంది. అయితే, వాతావరణం అనుకూలించకపోవడంతో ఆయన పశ్చిమ బెంగాల్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో బాగ్డోగ్రా నుంచి ఆయన వర్చువల్‌గా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# భారత్‌లో పీవోకే విలీనం ఖాయం

## - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) మనదేనని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అక్కడి ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు మన కుటుంబసభ్యులని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి భౌగోళికంగా వేరు పడినా వారు ఎప్పటికైనా ఇండియాలో కలుస్తారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ చాలా బలంగా ఉందన్నారు. పీవోకేలోని చాలా మంది ప్రజలు ఇండియాలో కలవాలని కోరుకుంటున్నారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. కొంతమంది మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారని ఆయన వివరించారు. పీవోకే ప్రజలు ఏదో ఒక రోజు భారత్‌లో ఏకమవుతారని.. ఆ రోజు ఎంతో దూరంలో లేదన్నారు. పీవోకే దానంతట అదే వస్తుందని.. అక్కడున్న వారికి ఇండియాతో దృఢమైన బంధాలు ఉన్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. పీవోకేలోని మెజారిటీ ప్రజలు భారత్‌లో కలవాలని కోరుకుంటున్నారని.. కొందరు మాత్రమే తప్పుదారి పట్టారని చెప్పుకొచ్చారు. మనం ఏమైనా చేయగలిగే స్థితిలోనే ఉన్నాం. అయితే శక్తితో పాటు సంయమనం కూడా ముఖ్యం. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశభద్రతకు మేకిన్ ఇండియా ముఖ్యమని రుజువయింది. మనం ఇప్పుడు ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలను నిర్మించడంతో పాటు.. కొత్తతరం యుద్ధ సాంకేతికతల పైనా దృష్టి పెట్టామని మంత్రి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన దేశీయంగా అభివృద్ధి చెందిన వ్యవస్థలు ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయి. శత్రుకవచాన్ని దాటుకొని వెళ్లగలమని నిరూపించాం. ఉగ్రస్థావరాలు, తర్వాత శత్రువుకు చెందిన మిలిటరీ స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరు చూశారు. ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చూపామని రాజ్‌నాథ్ చెప్పారు. ఈసందర్భంగా పాకిసాన్‌పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్ద ఖర్చేం కాదు కానీ, దానివల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఆ విషయం ఇప్పుడు పాక్‌కు తెలిసొచ్చిందన్నారు.

# మద్యం మనిషిని మృగంలా మారుస్తుంది: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: మద్యం మనిషిని మృగంలా మారుస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఏడేళ్ల కుమార్తెపై అత్యాచారానికి పాల్పడి దోషిగా నిర్ధారణ ఆయిన ఒక వ్యక్తి పెట్టుకున్న క్షమాశిక్ష పిటిషన్‌పై విచారణ సందర్భంగా గురువారం సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

కార్డియాలజిస్ట్ అయిన ఒక వ్యక్తి భార్యతో విడిపోయి వారణాసిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో తన ఏడేళ్ల కుమార్తెపై అత్యాచారానికి పాల్పడి భార్యకు విషయం తెలియజేశాడు. కుమార్తెను తన వద్దకు తెచ్చుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. 2018 నాటి ఈ ఘటనలో నిందితుడిని న్యాయస్థానం దోషిగా తేల్చి శిక్ష విధించింది.

తనకు విధించిన శిక్షను రద్దు చేయాలని దోషి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడంటూ వ్యాఖ్యానించింది. ఒక ఏడేళ్ల చిన్నారికి అతడు ఇలాంటి పరిస్థితి కల్పించాడు. ఎవరూ కూడా తమ కుమార్తెలపై ఇలాంటి దారుణ చర్యకు పాల్పడరు. ఆ బాలికకు కన్న తండ్రిపై అబద్ధపు సాక్ష్యాలు చెప్పాల్సిన అవసరం ఏంటి.. ఆమె ఎంతో బాధను అనుభవించింది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు. అతడికి బెయిల్ ఇవ్వకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. దోషిగా తేలిన అతడికి శిక్ష నుంచి మినహాయింపు ఎలా కల్పించాలని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దోషి చేసుకున్న అభ్యర్థనను తిరస్కరిస్తూ అతడి పిటిషన్‌ను కొట్టేసింది.

# ఏఓబీలో మావోల కీలకనేత హిడ్మా అరెస్ట్



కోరాపుట్: ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం (ఏవోబీ)లో మావోయిస్టుల కీలక నేత కుంజం హిడ్మా అరెస్ట్ అయ్యారు. ఒడిశాలోని కొరాపుట్‌లో హిడ్మాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి ఏకే 47తో పాటు పలు పేలుడు పదార్థాలకు సంబంధించి న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా గత సంవత్సర కాలంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఏవోబీకి సంబంధించి ఆపరేషన్ కగార్‌లో పెద్ద ఎత్తున కీలక నేతలంతా నేలరాలుతున్నారు. అనేక మార్లు భద్రతా బలగాలతో మావోయిస్టుల ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చాలా మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. చాలా కాలంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న నేపథ్యంలో మావోయిస్టుల వద్ద ఉన్న ఆయుధాలు కూడా పూర్తి స్థాయిలో అడుగంటిన పరిస్థితి. ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఏవోబీ ప్రాంతంవైపు కూడా పెద్ద ఎత్తున భద్రతా బలగాలు దృష్టిసారించాయి. ముఖ్యంగా ఒడిశాలో కొన్ని ప్రాంతాల నుంచి భారీగా పేలుడు పదార్థాలును ఛత్తీస్‌గఢ్‌కు తీసుకువస్తున్నారన్న విశ్వసనీయ వర్గాల సమాచారంలో పక్కా పథకం ప్రకారం హిడ్మాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రక్షణ ప్రాజెక్ట్‌ల్లో విపరీత జాప్యం

**- కాంట్రాక్ట్‌లపై సంతకాలు జరుగుతాయి.. ఆయధాలు మాత్రం అందవు**

**- వాయుసేనాధిపతి ఏపీ సింగ్ అసంతృప్తి**

న్యూఢిల్లీ: రక్షణ రంగ ప్రాజెక్టుల జాప్యంపై భారత వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన సీఐఐ వార్షిక సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే అమర్‌ప్రీత్ ఈ వ్యాఖ్యలు చేయటం గమనార్హం. చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరగుతాయి. కానీ ఆయుధాలు మాత్రం ఎప్పటికీ అందవు. కాల పరిమితి ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకు రావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే 2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక అమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు. మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకుంటేనే యుద్ధాలు గెలుసామని ఆయన స్పష్టం చేశారు.

**మారుతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి**

యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ సూచించారు. మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో మనం ఎక్కడ ఉన్నాం.. భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. అమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ స్థాయిలో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుందని ఆయన పేర్కొన్నారు..

ఈ ఏడాది జనవరిలో కూడా తేజస్ డెలివరీల పై ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థల పై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకి ఎగిరింది. 2016 నుంచి ఇప్పటి వరకు 40 విమానాల డెలివరీ కూడా పూర్తికాలేదని నాడు ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది.

# మా సైన్యం మేల్కొనేలోపే...

## - భారత సేనలు దాడి చేశాయన్న పాక్ ప్రధాని



ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్, పీవోకేలో దాడులు చేసిన భారత సైన్యం.. అనేక ఉగ్ర, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు చేసిందన్నారు. వాస్తవానికి మే 10 తెల్లవారుజామున భారత్‌పై దాడులు చేసేందుకు తమ సైన్యం సిద్ధమైందని, అంతలోపే భారత క్షిపణులు తమ స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు. "భారత్ దాడులను దీటుగా తిప్పికొట్టాలని మే 9 రాత్రి మేం నిర్ణయించుకున్నాం. 10న తెల్లవారుజామున ప్రార్థనలు ముగిసిన వెంటనే.. 4.30 గంటలకు దాడులు చేసేందుకు మా సైన్యం సిద్ధమైంది. కానీ, మా ప్రణాళిక అమలుకు కొన్ని గంటల ముందే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. రావల్పిండి ఎయిర్‌పోర్టు సహా అనేక కీలకప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేసింది" అని ప్రధాని షరీఫ్ పేర్కొన్నారు. అజర్‌బైజాన్ పర్యటనలో భాగంగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దాడుల ప్రణాళిక గురించి ఆర్మీ చీఫ్ మునీర్ తనకు ముందస్తుగానే తెలియజేశారని అన్నారు.

భారత దూకుడుతత్వం ఘర్షణను మరింత పెంచిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. భారత్ దాడి చేసినప్పుడు దేశాన్ని రక్షించుకోవడం తప్పితే తమకు మరో మార్గం లేదన్నారు. కాల్పుల విరమణకు ఆర్మీ చీఫ్ మునీర్ సలహా ఇచ్చారని, ఈ ఘర్షణ మరింత ముదరకూడదనే ఉద్దేశంతో తాను కూడా అందుకు అంగీకరించానని చెప్పారు. ఇదిలాఉంటే, పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండిలోని నూరాఖాన్, చక్వాల్లోని మురీద్, జాంగ్ జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాలతోపాటు ఇతర ప్రావిన్సుల్లో భారత్ దాడులు చేసింది. దీంతో దిగివచ్చిన దాయాది దేశం.. కాల్పుల విరమణను ప్రతిపాదించింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన భారత్.. డీజీఎంవో స్థాయి అధికారులు చర్చల అనంతరం కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయి.

# గాజాలో ఆహార సంక్షోభం

## - ఆకలితో గోదాములపై దాడులు



ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య పోరు తీవ్రతరమైంది. ఈ పోరులో గాజాలో అనేకమంది సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు ఆ ప్రాంతంలో ఆకలి సంక్షోభం నెలకొంది. అన్నపానీయాలతో పాటు ఇతర అత్యవసర సామగ్రి సరిగా అందక ప్రజలు అల్లాడుతున్నారు. ఈక్రమంలో ఆకలి తీర్చుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటుచేసిన గిడ్డంగుల పైనే ఏకంగా దాడులకు పాల్పడుతున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాజా ప్రజలకు అందించే మానవతా సాయం తరలింపునకు టెల్‌అవీవ్ పరిమితంగానే అనుమతించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే డీర్ అల్ బలాహ్‌లోని ఆహార పదార్థాల గిడ్డంగిపై ప్రజలు దాడి చేశారని గిడ్డంగి అధికారులు తెలిపారు. గోధుమపిండి, ఇతర ఆహార పదార్థాలు కలిగిఉన్న పెట్టెలను లూటీ చేసినట్లు వెల్లడించారు. గాజాలో మానవతా అవసరాలు అదుపుతప్పాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు అందే సాయాన్ని తక్షణమే పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి నెట్టింట వైరల్ అవుతున్న వీడియోలో గన్ పేలుడు శబ్దాలు కూడా వినిపిస్తున్నాయి.

ఐక్యరాజ్యసమితితో పాటు అంతర్జాతీయ సంస్థలకు చెందిన 121 ట్రక్కుల మానవతా సాయం బుధవారం గాజాలోకి ప్రవేశించాయని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. అయితే, ఇది అక్కడి ప్రజల అవసరానికి అందుబాటులో లేదని ఐరాస అధికారులు పేర్కొంటున్నారు. ఈ సాయం మరింత పెరగాలని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఐరాస మానవతా కార్యాలయం అధికారి జొనాథన్ విఠల్ మాట్లాడుతూ.. గాజాకు అందించే సాయాన్ని హమాస్ మళ్లిస్తోందనే ఆరోపణలను ఖండించారు. ఇజ్రాయెల్లోని కెరెమ్ షాలోమ్ సరిహద్దులు దాటే సమయంలో ఒక క్రిమినల్ గ్యాంగ్ ఈ సాయాన్ని లూటీ చేస్తోందని ఆరోపించారు. సాయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా గాజాకు అందే మానవతా సాయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరులో 54 వేల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. అయితే, ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం సరిపోదనే ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా.. గాజాలో మానవతా సాయాన్ని ఇప్పటివరకు ఐరాస సంస్థలు, ఇతర స్వచ్ఛందసంస్థలు పర్యవేక్షించేవి. అయితే ఆ సాయం హమాస్‌కు చేరుతోందని, దాన్ని తప్పించేందుకు గాజా హ్యుమానిటేరియన్ ఫౌండేషన్‌ను ఇజ్రాయెల్ ఏర్పాటుచేసింది. ప్రస్తుతం సాయం ఈ ఫౌండేషన్ ద్వారా అందుతోంది. అయితే దీన్ని ఐరాస, ఇతర స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

# ఆ ఒప్పందం వద్దని ట్రంప్‌పై వత్తిడి

## - మాట వినలేదనే దూరమైన ఎలాన్ మస్క్



అమెరికా ప్రభుత్వంలోని డోజ్ శాఖ బాధ్యతల నుంచి అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వైదొలిగారు. ఈ సంచలన నిర్ణయం వెనక కారణమేంటో చెప్పలేదు. కానీ.. ప్రత్యేక గవర్నమెంట్ ఉద్యోగిగా తన షెడ్యూల్ ముగిసిందని పేర్కొన్నారు. ట్రంప్– మస్క్ బంధం చెడిందంటూ వార్తలు వస్తోన్నవేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ఈక్రమంలోనే తాజాగా ఓ కథనం వెలుగులోకి వచ్చింది. కృత్రిమ మేధ సంస్థ ఓపెన్ ఏఐ–యూఏఈ మధ్య ఒప్పందం కుదర్చవద్దని మస్క్ అమెరికా అధ్యక్షుడిపై ఒత్తిడి తెచ్చినట్లు వాల్ట్ జర్నల్ కథనం సారాంశం. దీన్ని వైట్ హౌస్ పట్టించుకోలేదని సమాచారం.

ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ ఏడాది ఆరంభంలో 'స్టార్ట్' అనే ప్రాజెక్టును ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే అబుదాబీలో అతి పెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు 'స్టార్ట్ యూఏఈ' అని వెంచరన్‌ను ప్రకటించారు. ఇందులో జీ42, ఎమిరాటి ఏఐ కంపెనీలు భాగస్వామిగా ఉండనున్నాయి. ఇటీవల ట్రంఫ్ గల్ఫ్ పర్యటన సందర్భంగా ఓపెన్ ఏఐ–యూఏఈ మధ్య దీనిపై ఒప్పందం ఖరారైనట్టు సమాచారం. అంతేకాదు.. ట్రంప్ పర్యటనలో ఆయన వెంట ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ అల్ట్మన్ కూడా ఉన్నారు.

ఇది నచ్చని మస్క్, ఒప్పందం కుదుర్చుకోవద్దని ట్రంప్ సర్కారుపై ఒత్తిడి తెచ్చినట్లు వాల్ట్ కథనం వెల్లడించింది. ఆ ప్రాజెక్టులో తన 'ఎక్స్ఐ'ను కూడా చేర్చాలని ప్రపంచ కుబేరుడు పట్టుబట్టారట. అంతేగాక, స్వయంగా జీ42 కంపెనీ ఛైర్‌పర్సన్‌కు మస్క్ ఫోన్ చేసి.. "ఎక్స్ఐ లేకుండా.. ట్రంప్ ఎలాంటి డీల్‌ను అంగీకరించరు' అని చెప్పినట్లు సదరు కథనం పేర్కొంది.

అయితే, మస్క్ ఒత్తిడిని పట్టించుకోకుండా ట్రంప్ సర్కారు డీల్‌కు సుముఖత వ్యక్తంచేసినట్లు సమాచారం. వైట్ హౌస్ అధికారులు ఈ ఒప్పందాన్ని పరిశీలించి ప్రణాళిక ప్రకారమే డీల్ కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఓ అధికారి మాట్లాడుతూ.. "మస్క్ ఆందోళనలో నిజం ఉందో, లేదో పక్కనబెడితే.. శామ్ ఆల్ట్మన్‌తో ఆయనకు సుదీర్ఘకాలంగా వైరం ఉన్న విషయం అందరికీ తెలిసిందే. దానివల్లే ఆయన ఈ ఒత్తిడి తెచ్చి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి" అని అన్నారు.

2022 నవంబరులో వచ్చిన ఓపెన్ ఏఐకి చెందిన చాట్ జీపీటీ ఆరు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ సంపాదించుకున్న సంగతి తెలిసిందే. అయితే, 2015లో ఓపెన్ ఏఐను శామ్ ఆల్ట్మన్ బృందం స్థాపించినప్పుడు మస్క్ అందులో పెట్టుబడులు పెట్టారు. 2018లో ఆ కంపెనీని వీడారు. తర్వాత 2019లో మైక్రోసాఫ్ట్ ఓపెన్ ఏఐలో 14 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. ఈక్రమంలోనే ఓపెన్ ఏఐ, మైక్రోసాఫ్ట్‌పై మస్క్ గతేడాది దావా వేశారు. కంపెనీ స్థాపించినప్పుడు రాసుకున్న ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నారంటూ అందులో ఆరోపించారు.

# అణు క్షిపణులపై ఇరాన్ దృష్టి

## బయటపెట్టిన ఆస్ట్రియా నిఘా సంస్థలు



ఇరాన్ దీర్ఘశ్రేణి అణు క్షిపణులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిందని ఆస్ట్రియాకు చెందిన నిఘా సంస్థలు నివేదికలు ఇచ్చాయి. "ప్రాంతీయంగా ఉన్న రాజకీయ లక్ష్యాలను బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఇస్లామిక్ రిపబ్లిక్ పునర్ వ్యవస్థీకరణకు ఇరాన్ తీవ్రంగా యత్నిస్తోంది. అణ్వాయుధాలతో బయట దాడులనుంచి రక్షణ పొందుతూ.. పశ్చిమాసియా చుట్టుపక్కల ఆధిపత్యాన్ని పెంచుకోవడం కోసం ప్రయత్నిస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమం చాలా పురోగతి సాధించింది. దీంతోపాటు దాని అమ్ములపొదిలో సుదూర ప్రాంతాల్లో అణువార్ హెడ్లను ప్రయోగించగల సామర్థ్యం కూడా పెరుగుతోంది" అని అందులో పేర్కొన్నారు. మొత్తం 211 పేజీల ఈ నివేదికలో 99సార్లు ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రస్తావించారు. వియన్నాలోని ఇరాన్ దౌత్యకార్యాలయం మొత్తం గూఢచారులతో నిండిపోయిందని ఆ నివేదిక పేర్కొంది. మరోవైపు అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ అభిప్రాయానికి ఇది భిన్నంగా ఉంది. ఇటీవల ఆమె మాట్లాడుతూ.. అమెరికా నిఘావర్గాల అంచనా ప్రకారం అణుబాంబును ఇరాన్ ఇప్పటి వరకు తయారు చేయలేదని పేర్కొన్నారు.

# పాక్‌లో అణుపరీక్షల వార్షికోత్సవ ర్యాలీ

## నేతలతో కలిసి పాల్గొన్న ఉగ్రవాదులు



పాకిస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది, పహల్గాం ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైపుల్లా కసూరీ పాల్గొన్నాడు. దేశ అణు పరీక్షల వార్షికోత్సవం సందర్భంగా పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. లాహోర్ నిర్వహించిన కార్యక్రమంలో పంజాబ్ అసెంబ్లీ ప్రావిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాత్‌తో కలిసి అతడు వేదిక పంచుకోవడం గమనార్హం. ఈ ర్యాలీలో భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కసూరీ మాట్లాడుతూ "తనను పహల్గాం ఉగ్రదాడికి మాస్టర్ మైండ్‌గా నిందించడంతో.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయ్యాను" అని వ్యాఖ్యానించాడు. దాదాపు 20 నిమిషాలపాటు సాగిన అతడి ప్రసంగంలో భారత్‌పై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ భాగంగా భారత్ దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అలహాబాద్‌లో పలు నిర్మాణాలు చేపడతానని చెప్పాడు. ఇదే ర్యాలీలో లష్కరే తయ్యిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ కుమారుడు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్లా సయీద్ కూడా పాల్గొన్నాడు. అతడు కూడా భారత వ్యతిరేకతను పెంచేలా ప్రసంగించాడు. తల్హా గతంలో లాహోర్ నుంచి నేషనల్ అసెంబ్లీ 122వ సీట్ నుంచి ఎన్నికల్లో నిలబడి ఓడిపోయాడు. లష్కరే రాజకీయ విభాగమైన పీఎంఎంఎల్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటుంటాడు. పాకిస్థాన్లోని లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్, పైసలాబాద్ ఇటీవల ఈ సంస్థ భారత వ్యతిరేక ప్రచారం నిర్వహించింది. పాకిస్థాన్లో అధికారికంగా లష్కరేపై నిషేధం ఉన్నా.. అది పీఎంఎంఎల్ ముసుగులో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇక దీని అధినేత హాఫీజ్ సయీదన్ను ఇప్పటికే ఐరాస ఉగ్రవాదిగా ప్రకటించింది.



### 9 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు ఆర్‌సీబీ..

# పంజాబ్ కింగ్స్‌పై ఘన విజయం!




ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఫైనల్‌కు దూసుకెళ్లింది. పంజాబ్ కింగ్స్‌తో గురువారం ముల్లాన్‌పూర్ వేదికగా ఏకపక్షంగా సాగిన క్వాలిఫయర్-1లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బౌలింగ్‌లో నిప్పులు చెరిగి పంజాబ్ కింగ్స్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసిన ఆర్‌సీబీ.. అనంతరం ఫిల్ సాల్ట్ విధ్వంసంతో సునాయస విజయాన్నందుకుంది. 9 ఏళ్ల తర్వాతా ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18 ఏళ్ల తమ కలను సాకారం చేసుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. మరోవైపు ఊహించని ఆటతీరుతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న పంజాబ్ కింగ్స్‌కు క్వాలిఫయర్-2 రూపంలో మారో అవకాశం ఉంది. ఈ మ్యాచ్ హెూరా హెూరీగా సాగుతుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది.

**నిప్పులు చెరిగిన బౌలర్లు..**

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ పంజాబ్ కింగ్స్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు కుప్పకూలింది. పంజాబ్ బ్యాటర్లలో మార్కస్ స్టోయినీస్(17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26) మినహా అంతా విఫలమయ్యారు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(7), ప్రభ్ సిమ్రాన్ సింగ్(18)తో పాటు జోష్ ఇంగ్లీస్(4), శ్రేయస్ అయ్యర్(2), నెహాల్ వధేరా(8) తీవ్రంగా నిరాశపరిచారు. ఆర్‌సీబీ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(3/21), సుయాశ్ శర్మ(3/17) మూడేసి వికెట్లు తీయగా.. యశ్ దయాల్(2/26) రెండు వికెట్లు పడగొట్టాడు. భువనేశ్వర్ కుమార్, రొమారియో షెపెర్డ్‌కు చెరో వికెట్ దక్కింది. అనంతరం ఆర్‌సీబీ 10 ఓవర్లలోనే 2 వికెట్లకు 106 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఫిల్ సాల్ట్(27 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 56 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. రజత్ పటీదార్(8 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 15 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. పంజాబ్ బౌలర్లలో కైల్ జెమీసన్, ముషీర్ ఖాన్ చెరో వికెట్ తీసారు. ఆర్‌సీబీ ఫైనల్ చేరడం ఇది నాలుగో సారి. గతంలో 2009, 2011, 2016లో ఫైనల్ చేరిన ఆర్‌సీబీ తృటిలో టైటిల్ చేజార్చుకుంది.

**కోహ్లీ ఔటైనా..**

105 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో ఆర్‌సీబీకి శుభారంభం దక్కింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(12) త్వరగానే ఔటైనా.. తొలి వికెట్‌కు 30 పరుగుల భాగస్వామ్యం దక్కింది. కైల్ జెమీసన్ కాస్త కట్టడిగా వేసినా.. క్రీజులోకి వచ్చిన మయాంక్ అగర్వాల్(19)తో కలిసి ఫిల్ సాల్ట్ దూకుడుగా ఆడాడు. తనకే సాధ్యమైన బౌండరీలతో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. దాంతో పవర్ ప్లేలోనే ఆర్‌సీబీ వికెట్ నష్టానికి 61 పరుగులు చేసింది.

54 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ముషీర్ ఖాన్ విడదీసాడు. మయాంక్ అగర్వాల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి రజత్ పటీదార్ రాగా.. ఫిల్ సాల్ట్ 23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం అతను అదే జోరు కొనసాగించగా.. రజత్ పటీదార్ సిక్సర్‌తో విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

**జితేశ్ శర్మ కళ్లు చెదిరే క్యాచ్..**

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) వికెట్ కీపర్ జితేష్ శర్మ కళ్లు చెదిరే క్యాచ్‌తో ఔరా అనిపించాడు. వికెట్ల వెనుకాల సూపర్ మ్యాన్‌లా గాల్లో ఎగురుతూ సింగిల్ హ్యాండ్‌తో అందుకున్న ఈ క్యాచ్ మైదానంలోని ఆటగాళ్లు, అభిమానులతో పాటు టీవీల ముందున్న ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యానికి గురి చేసింది. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్యాచ్‌ను చూసిన నెటిజన్లు 'బాప్‌రే.. వాటే క్యాచ్'.. జితేశ్ శర్మ సింగిల్ హ్యాండ్ క్యాచ్ పోలా అదిరిపోలా అని కామెంట్ చేస్తున్నారు. ఈ సీజన్‌లోనే ఇది అత్యుత్తమ క్యాచ్‌గా నిలుస్తుందని కూడా నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# మ్యాచ్ మధ్యలో గొడవ

### గ్రౌండ్‌లోనే క్రికెటర్ల ఫైటింగ్ - సిక్స్ కొట్టాడని బ్యాటర్‌ను కొట్టిన బౌలర్




ఎమర్జింగ్ కప్‌లో భాగంగా బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రిపాన్ మోండోల్, త్షెపో తులి మైదానంలో గొడవకు దిగారు. బంగ్లాదేశ్ ఆటగాడు రిపాన్ మోండల్ సఫారీ బౌలర్ తులి బౌలింగ్‌లో స్ట్రెయిట్ సిక్స్ బాదడంతో ఈ ఘర్షణ జరిగింది. ఇద్దరి మధ్య వాగ్వాదంలా ప్రారంభమై.. ఘర్షణ చాలా తీవ్రంగా మారింది. ఇద్దరూ ఒకరినొకరు తోసుకున్నారు. బ్యాటర్‌తో గొడవకు దిగిన తులి అతడిని కొట్టాడు. రిపాన్ మోండోల్ కూడా తిరగబడడంతో గొడవ పెద్దదిగా మారింది. అంపైర్లు జోక్యం చేసుకున్నప్పటికీ ఆటగాళ్లు శాంతించలేదు. అంపైర్లు, మిగతా ఆటగాళ్లు కలగజేసుకుని ఇద్దరినీ విడదీశారు. వారిపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మ్యాచ్ రిఫరీ ఈ ఘటనపై నివేదిక ఇవ్వనున్నాడు. రెండు దేశాల క్రికెట్ బోర్డులు కూడా తదుపరి చర్యలు తీసుకుంటాయి.

**గొడవను ప్రారంభించిన సఫారీ బౌలర్**

బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఢాకాలో జరుగుతున్న 4 రోజుల మ్యాచ్‌లో బుధవారం రిపాన్ మోండల్, త్షెపో తులి గొడవపడ్డారు. రిపాన్ మోండల్ బంగ్లాదేశ్ జట్టుకు చెందినవాడు కాగా.. త్షెపో తులి దక్షిణాఫ్రికా జట్టుకు చెందినవాడు. త్షెపో తులి బంతికి రిపాన్ మోండోల్ సిక్స్ కొట్టినప్పుడు ఈ ఘటన జరిగింది. సిక్స్ కొట్టిన తర్వాత రిపాన్ మోండోల్.. తులి వైపు చూశాడు. ఇది తులికి కోపం తెప్పించింది. రిపాన్ తన తోటి బ్యాటర్ వైపు వెళ్తుండగా తులి అతని వైపు పరిగెత్తాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాదన ప్రారంభించింది. అది కాస్త ఘర్షణకు దారితీసింది.

వాదన సమయంలో ఇద్దరు ఆటగాళ్లు కూడా ఒకరినొకరు తోసుకున్నారు. ఒక అంపైర్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించాడు. కానీ వారు వినలేదు. అప్పుడు మరో అంపైర్, మిగిలిన ఆటగాళ్లు కలిసి వారిద్దరినీ శాంతింపజేశారు. ఈ ఘటన తర్వాత కూడా ఉద్రిక్తత తగ్గలేదు. మూడు బంతుల తర్వాత రిపాన్ కొట్టిన బంతిని తులి ఆపాడు. తులి వెంటనే బంతిని రిపాన్ వైపు విసిరేశాడు. కానీ రిపాన్ బ్యాట్‌తో తనను తాను రక్షించుకున్నాడు. మ్యాచ్ రిఫరీ ఈ ఘటనను ఇరుదేశాల క్రికెట్ బోర్డులకు నివేదించనున్నారు. ఈ విషయంపై రెండు బోర్డులు తదుపరి చర్యలు తీసుకోవచ్చు. ఈ సిరీస్ లో ఇది మొదటి ఘటన కాదు..అంతకు ముందు వన్డే సిరీస్ సమయంలో ఆండిలే సిమెలానే, జీషన్ ఆలంలను కూడా ఒక్కొక్క మ్యాచ్‌కు సస్పెండ్ చేశారు.

### ఆస్ట్రేలియా - ఇండియా..

# మహిళల జట్టు వన్డే సిరీస్ షెడ్యూల్‌ను విడుదల చేసిన బీసీసీఐ




స్వదేశంలో భారత మహిళల జట్టుకు, ఆస్ట్రేలియా వుమెన్స్ టీమ్‌తో సెప్టెంబర్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. దీనికి సంబంధించిన షెడ్యూలును బీసీసీఐ విడుదల చేసింది. సెప్టెంబర్ 14న ప్రారంభమయ్యే ఈ సిరీస్ చెన్నైలోని చిదంబరం స్టేడియంలో జరగనుంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న మహిళల వన్డే ప్రపంచ కప్ కోసం ఇరు జట్ల సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్‌లన్నీ చైన్నై వేదికగా మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభంకానున్నాయి.

**ఇండియా *VS* ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూలు**

**మొదటి వన్డే: సెప్టెంబర్ 14**

**రెండో వన్డే సెప్టెంబర్ 17**

**మూడో వన్డే సెప్టెంబర్ 20**

ఈ సిరీస్‌లో విజయం సాధించి, వన్డే వరల్డ్ కప్‌లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొనాలని భారత మహిళ జట్టు ఆకాంక్షిస్తోంది. 2007 సంవత్సరం నుంచి చెపాక్ స్టేడియం మహిళల వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ మైదానంలో మొదటగా భారత్, న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ జరిగింది. ఇటీవలే మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌కు చెపాక్ స్టేడియం వేదికైంది. గత సంవత్సరం భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఒక టెస్ట్ మ్యాచ్ సైతం ఈ మైదానంలోనే జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు వన్డే ఫార్మాట్‌లో భారత జట్టు చక్కటి ప్రదర్శనలు కనబరుస్తూ వస్తోంది. జనవరిలో స్వదేశంలో ఐర్లాండ్‌ను మట్టికరిపించింది. ఇటీవలే శ్రీలంకలో జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లో ఫైనల్లో లంక జట్టును ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

# 2న వీరమల్లు ట్రైలర్?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ మూవీ 'హరిహర వీరమల్లు' ఇప్పటికే ప్రేక్షకుల్లో ఎలాంటి అంచనాలు క్రియేట్ అయ్యాయో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను హిస్టారికల్ ఎపిక్ డ్రామాగా క్రిష్, జ్యోతికృష్ణ డైరెక్ట్ చేయగా పవన్ సరికొత్త పాత్రలో ప్రేక్షకులను స్టన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 2న రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరింత బజ్ క్రియేట్ కావడం ఖాయమని వారు భావిస్తున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, బాబీ డియోల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఏ.ఎం.రత్నం ప్రొడ్యూస్ చేస్తున్నారు.



# ఆగస్టులో మాసజాతర

టాలీవుడ్ సీనియర్ హీరోస్‌లో మోస్ట్ ఎనర్జిటిక్ హీరో మాస్ మహారాజ రవితేజ. తాను హీరోగా యంగ్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న రెండో చిత్రమే "మాస్ జాతర". కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న సినిమాపట్ల మంచి హైప్ ఆల్రెడీ ఉంది. అయితే ఈ మేలోనే విడుదల కావాల్సివున్న చిత్రం వాయిదా పడింది. ఇక కొత్త డేట్ కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ఇపుడు ఫైనల్‌గా మేకర్స్ ఆ డేట్‌ని ఇచ్చేసారు. రవితేజపై ఒక మాస్ పోస్టర్‌ని విడుదల చేసి ఈ ఆగస్ట్ 27న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ చిత్రం విడుదల చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసేసారు. దీనితో మాస్ ఫ్యాన్స్ ఆరోజుకి రెడీ అయిపోవాలని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.

## బ్లో అప్





# తమిళ డైరెక్టర్‌తో రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో చేస్తున్న సాలిడ్ చిత్రం "పెద్ది". భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఓ రేంజ్‌లో ఎగ్జైటెడ్‌గా ఎదురు చూస్తుండగా రామ్‌చరణ్ దీనికి ముందే కోలీవుడ్ దర్శకుడు శంకర్‌తో వర్క్ చేసి ఊహించని ఫలితాన్ని అందుకోవాల్సి వచ్చింది. అయితే మన తెలుగు హీరోస్‌కి తమిళ దర్శకులతో సక్సెస్ రేట్ చాలా తక్కువే ఉందని చెప్పాలి. ఇలాంటి సమయంలో కూడా రామ్‌చరణ్ మరో తమిళ దర్శకునికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఆ దర్శకుడు ఎవరు? ఎవరు? అనేది ప్రస్తుతానికి బయటకి రాలేదు కానీ చర్చలు అయితే సాగుతున్నాయట. గత కొన్నాళ్ల నుంచి లోకేష్ కనగరాజ్‌తో సినిమా అనే బజ్ ఉంది. మరి ఇది తప్ప మరో కాంబినేషన్ అంటే ఫ్యాన్స్ ఆలోచనలో పడతారని చెప్పడంలో సందేహం లేదు.

# ఆడియో లాంచ్‌కు కుబేర రెడీ




టాలీవుడ్‌లో తెరకెక్కిన చిత్రాల్లో దర్శకుడు శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేస్తున్న లేటెస్ట్ మూవీ 'కుబేర'. తమిళ హీరో ధనుష్, అక్కినేని నాగార్జున కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ కూడా ఆకట్టుకునే విధంగా ఉండటంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌ను వేగవంతం చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఇందులో భాగంగా ఈ చిత్ర ఆడియో లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారు. పాన్ ఇండియా భాషల్లో ఈ మూవీని రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. ఈ క్రమంలో ఈ చిత్ర ఆడియో లాంచ్ ఈవెంట్‌ను చెన్నైలోని శ్రీ సాయిరామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని లియో ముత్తు ఇండోర్ స్టేడియంలో జూన్ 1న గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ ఆడియో లాంచ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్టులుగా ఎవరు వస్తున్నారా అనే అంశంపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో అందాల భామ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# వీరమల్లు కథ అదేనట!




మన సంస్కృతి సంప్రదాయాలకి అద్దం పడుతూ... సనాతన ధర్మం గొప్పతనాన్ని వీర మల్లు పాత్ర చాటుతుందని చెప్పారు దర్శకుడు జ్యోతికృష్ణ. ఆయన క్రిష్ జాగర్లమూడితో కలిసి తెరకెక్కించిన చిత్రం 'హరిహర వీరమల్లు'. పవన్ కల్యాణ్ కథానాయకుడు. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్ ముఖ్య భూమిక పోషించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మించారు. ఎఎం రత్నం సమర్పకులు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'తార తార...' అంటూ సాగే పాటని బుధవారం చెన్నైలో విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి స్వరపరిచిన ఈ గీతానికి శ్రీహర్ష సాహిత్యం అందించగా, లిప్సిక భాష్యం, ఆదిత్య అయ్యంగార్ ఆలపించారు. పాట విడుదల అనంతరం దర్శకుడు జ్యోతికృష్ణ మాట్లాడుతూ "మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. అంతర్జాతీయ స్థాయి గ్రాఫిక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేశాయి. పవన్‌కల్యాణ్ కేవలం నటుడు మాత్రమే కాదు, ఆయనకి ఎన్నో విభాగాల్లో పట్టుంది. ఆరోగ్యం బాగోలేనప్పుడు కూడా ఈ సినిమా కోసం పనిచేశార"న్నారు. సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ "పవన్ కల్యాణ్ సినిమా అంటే సంగీతంలోనూ పవర్ కనిపించాలి. అందరూ ఎంతో ప్రేమతో చేసిన ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. ఎ.ఎం.రత్నం మాట్లాడుతూ 'ఐదేళ్లు ఎంతో కష్టపడి ఈ సినిమాని రూపొందించాం. సంగీత దర్శకుడు కీరవాణి, కళా దర్శకుడు తోట తరణి... ఇలా పలువురు ప్రముఖులు ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమాతో ఐదేళ్లు ప్రయాణం చేసిన నిధి అగర్వాల్‌కి కృతజ్ఞతలు' అన్నారు.

# దీపికకు తమన్నా సపోర్ట్?

కొన్ని రోజులుగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమెకు సంబంధించిన ఓ పోస్టుకు ఇన్‌స్టాలో తమన్నా లైక్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీపికాకు ఆమె సపోర్ట్ చేస్తున్నారంటూ కథనాలు వెలువడ్డాయి. దీనిపై మిల్కీబ్యూటీ స్పందించారు. తన ఇన్‌స్టా స్టోరీలో వివరణ ఇచ్చారు. "తనకు తానుగా పోస్టును ఇన్‌స్టా ఎలా లైక్ చేస్తుందో చెబితే బాగుంటుంది. ఎందుకంటే ఈ విషయం తెలియని కొందరు దీన్ని పెద్ద వార్తలాగా ప్రచారం చేశారు. నేను పూర్తి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి" అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆ పోస్టును తమన్నా కావాలని లైక్ చేయలేదని స్పష్టమవుతోంది.

అసలేం జరిగిందంటే.. దీపికాకు చెందిన పాత వీడియోని తాజాగా ఓ అభిమాని షేర్ చేశారు. అందులో ఆమె ఓవర్ టైమ్ పనిచేయడం, ప్రపంచంలో ఉన్న లింగ అసమానతలతో పాటు మరికొన్ని విషయాల గురించి మాట్లాడారు. ఈ పోస్టుకు తమన్నా లైక్ కొట్టినట్లు ఆ అభిమాని ఓ స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు. దీంతో ఆమెకు తమన్నా సపోర్ట్ చేస్తున్నారంటూ కథనాలు వచ్చాయి. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఒక స్టార్ డైరెక్టర్ చేసిన కామెంట్స్ దీపికను ఉద్దేశించే అంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో తమన్నా ఆమెకు సంబంధించిన పోస్టును లైక్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

